# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.04-04-2016 సోమవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 26-03-2016. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/1 - ది.29-1-2016న శుక్రవారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/2 - విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్మార్ట్ నగరాల అమలు యొక్క సాధ్యాసాధ్యాలను పరిశీలించుటకుగాను ఇన్ఫర్మేషన్ ద్వారా బెంగుళూరుకు చెందిన ప్రముఖ హార్డ్‌వేర్ మరియు నెట్ వర్కింగ్ ప్రొవైడర్ అయిన M/s. సిస్కో టెక్నాలజీ వారితో సంప్రదింపులు జరిపి విజయవాడ నగరంలోని బందరురోడ్డు ఏరియాను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయుటం జరిగింది. ఆ ప్రాజెక్టుకు **"గోల్డెన్ మైల్ ప్రాజెక్ట్"** గా నామకరణం చేయటం జరిగింది.

ఈ విషయము Lr.No.2653 / Golden Mole / VMC Smart city / 2015, dt:27-11-2015 మరియు G.O.Rt. No.647 of M.A. & U.D. Department, dt: 03-10-2015 ద్వారా నగరపాలక సంస్థకు తెలియచేసినారు.

ఈ ప్రాజెక్ట్ నందు క్రింద తెలిపిన పనులు చేపట్టబడును.

1. సిటీ పోర్టల్ డెవలప్‌మెంట్ చేయు నిమిత్తం - రూ.20.00 లక్షలు
2. బందరు రోడ్డు నందు (బెంజిసర్కిల్ నుండి సబ్ కలక్టర్ కార్యాలయం వరకు) L.E.D లైట్స్ ఏర్పాటు చేయుటకుగాను రూ. 42.00 లక్షలు

సదరు సంస్థ ఈ ప్రాజెక్ట్‌నకు సంబంధించి సవివరమైన ప్లాన్‌ను ప్రభుత్వమునకు సమర్పించుట జరిగినది. ఈ ఒప్పందంలో M/s. సిస్కో (CISCO) సంస్థ ప్రధాన పాత్ర పోషిస్తుంది. దానికి ఈ సెంట్రిక్ (e-Centric) సంస్థ సహాయ సహకారాలు అందిస్తుంది.

ఈ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చు రూ.7.91 కోట్ల రూపాయలు. ఈ ప్రాజెక్ట్ పై యాజమాన్యం విజయవాడ నగరపాలక సంస్థకు ఇవ్వటం జరిగింది.

1. ఈ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చులో M/s. సిస్కో సంస్థ దాని వాటాగా రూ.3.81 కోట్లు ఖర్చు చేస్తుంది.
2. విజయవాడ నగరపాలక సంస్థ రూ.62.00 లక్షల రూపాయలు వెచ్చించవలసి వస్తుంది.
3. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు యొక్క వాటా రూ.3.00 కోట్లను ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ మరియు మౌళిక సదుపాయాల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భరిస్తుంది.
4. ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్స్ సంస్థ రూ.48.00 లక్షలు సమకూరుస్తుంది.

ఈ ప్రాజెక్ట్ మొత్తానికి మేనేజింగ్ డైరక్టర్ ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ మరియు మౌళిక సదుపాయాల డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను నోడల్ అధికారిగా ప్రభుత్వం నియమించుట జరిగింది.

ఈ విషయముపై కౌన్సిల్ వారి ఆమోదం మరియు నగరపాలక సంస్థ వాటా మొత్తం రూ.62.00 లక్షలు రూపాయలు జనరల్ ఫండ్స్ నుండి కేటాయించుటకుగాను ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీస్ వారి సూచన చదవడమైనది. (Rc.Voice/158989/2015)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.339, తేది: 29-1-2016 నందు వాయిదా వేయడమైనది)

4/4 - గౌరవ భారతదేశ ప్రధాన మంత్రిగారైన శ్రీ నరేంద్రమోడి గారు న్యూ ఢిల్లీలో స్మార్ట్ సిటి మరియు అమృత్‌పై జరిగిన కాన్ఫరెన్స్ సదస్సు నందు "నమ్మ" తరహా టాయిలెట్‌లను నేషనల్ బెస్ట్ ప్రాక్టీస్‌గా అభివర్ణించుట జరిగినది. దీనిలో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనరుగారు విజయవాడ నగరములో పాడైపోయిన టాయిలెట్స్ స్థానములో నమ్మ తరహా టాయిలెట్‌లను నిర్మించుట కొరకు నమ్మ కంపెనీ వారితో CMOH గారిని సర్వే జరిపి రిపోర్ట్ సమర్పించవలసినదిగా కోరియున్నారు.

తదుపరి CMOH గారు నమ్మ కంపెనీవారితో కలిసి నగరములోని మూడు సర్కిల్స్‌నందు సర్వే జరిపి సర్కిల్-3 నందు SI-8వ డివిజన్‌లో ఫిష్ మార్కెట్, SI-18వ డివిజన్‌లో కృష్ణలంకలో రెండు చోట్ల IGM స్టేడియము SI- 14వ డివిజన్ మరియు చుట్టుగుంట SI-1వ డివిజన్‌లలో నమ్మ తరహా టాయిలెట్లు ఏర్పాటు చేయుట కొరకు నమ్మ కంపెనీ వారు అంచనాలను సమర్పించియున్నారు.

కావున సర్కిల్-3 పరిధిలో పైన చెప్పిన 5 ప్రదేశములలో నమ్మ తరహా టాయిలెట్‌లను నిర్మించుటకు సుమారు రూ.94,00,000/- సొమ్ము అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విజయవాడ నగరములో 100 సీట్ల కమ్యూనిటీ టాయిలెట్లు కొరకు G.O.Rt. No.185, dt.20-03-2015న మంజూరు చేసిన రూ. 65 లక్షలు ఖర్చు చేయుటకు మరియు మిగిలిన సొమ్ము రూ.29 లక్షలు నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుట కొరకు మరియు సదరు పనిని "e" ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ తగు ఆదేశముల కొరకు కౌన్సిల్ వారికి సమర్పించడమైనది.
(Rc. V1-154616/2015)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.525, తేది: 29-1-2016 నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

5/5 - గౌరవ భారతదేశ ప్రధాన మంత్రిగారైన శ్రీ నరేంద్రమోడి గారు న్యూఢిల్లీలో స్మార్ట్ సిటి మరియు అమృత్‌పై జరిగిన కాన్ఫరెన్స్ సదస్సు నందు "నమ్మ" తరహా టాయిలెట్‌లను నేషనల్ బెస్ట్ ప్రాక్టీస్‌గా అభివర్ణించుట జరిగినది. దీనిలో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనరుగారు విజయవాడ నగరములో పాడైపోయిన టాయిలెట్స్ స్థానములో "నమ్మ" తరహా టాయిలెట్‌లను నిర్మించుట కొరకు నమ్మ కంపెనీ వారితో CMOH గారిని సర్వే జరిపి రిపోర్ట్ సమర్పించవలసినదిగా కోరియున్నారు.

తదుపరి CMOH గారు నమ్మ కంపెనీ వారితో కలిసి నగరములోని మూడు సర్కిల్స్‌నందు సర్వే జరిపి సర్కిల్-1 నందు గుజ్జారి యల్లారావు మునిసిపల్ మార్కెట్ చిట్టినగర్ SI- 24వ డివిజన్ మరియు DSRM హైస్కూలు, విద్యాధరపురం SI-20వ డివిజన్‌నందు రెండు ప్రదేశములలో నమ్మ తరహా టాయిలెట్లు ఏర్పాటు చేయుట కొరకు నమ్మ కంపెనీ వారు అంచనాలను సమర్పించియున్నారు.

కావున సర్కిల్-1 పరిధిలో పైన చెప్పిన 2 ప్రదేశములలో నమ్మ తరహా టాయిలెట్‌లను నిర్మించుటకు సుమారు రూ.64,95,000/- అక్షరాల అరువది నాలుగు లక్షల తొంబై అయిదు వేల రూపాయిలు సొమ్ము అవసరమైనందున ఆ సొమ్మును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుట కొరకు మరియు సదరు పనిని "e" ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ తగు ఆదేశముల కొరకు కౌన్సిల్ వారికి సమర్పించడమైనది. (Rc. V1-154612/2015)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.526, తేది: 29-1-2016 నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

6/6 - గౌరవ భారతదేశ ప్రధాన మంత్రిగారైన శ్రీ నరేంద్ర మోడి గారు న్యూఢిల్లీలో స్మార్ట్ సిటి మరియు అమృత్‌పై జరిగిన కాన్ఫరెన్స్ సదస్సు నందు "నమ్మ" తరహా టాయిలెట్‌లను నేషనల్ బెస్ట్ ప్రాక్టీస్‌గా అభివర్ణించుట జరిగినది. దీనిలో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనరు గారు విజయవాడ నగరములో పాడైపోయిన టాయిలెట్స్ స్థానములో "నమ్మ" తరహా టాయిలెట్‌లను నిర్మించుట కొరకు నమ్మ కంపెనీ వారితో CMOH గారిని సర్వే జరిపి రిపోర్ట్ సమర్పించవలసినదిగా కోరియున్నారు.

తదుపరి CMOH గారు నమ్మ కంపెనీవారితో కలిసి నగరములోని మూడు సర్కిల్స్‌నందు సర్వే జరిపి సర్కిల్-2 నందు పెజ్జోనిపేట, SI- 36వ డివిజన్, అరండల్ పేట, SI- 19వ డివిజన్ మరియు పూర్ణానందపేట SI- 31వ డివిజన్‌లలో నమ్మ తరహా టాయిలెట్లు ఏర్పాటు చేయుట కొరకు నమ్మ కంపెనీ వారు అంచనాలను సమర్పించియున్నారు.

కావున సర్కిల్-2 పరిధిలో పైన చెప్పిన 3 ప్రదేశములలో నమ్మ తరహా టాయిలెట్‌లను నిర్మించుటకు సుమారు రూ.1,01,55,000/- అక్షరాల ఒక కోటి ఒక లక్ష యాబది ఐదు వేల రూపాయిలు సొమ్ము అవసరమైనందున ఆ సొమ్మును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుట కొరకు మరియు సదరు పనిని "e" ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ తగు ఆదేశముల కొరకు కౌన్సిల్ వారికి సమర్పించడమైనది. (Rc. V1-154614/2015)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.527, తేది: 29-1-2016 నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

7/7 - భారత ప్రభుత్వము వారు అమృత్ పథకము క్రింద మౌళిక సౌకర్యములు మెరుగుపరుచుటకు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణముగా వసతుల కల్పన ప్రాధాన్యతా క్రమములో ఈ క్రింద చూపిన విధముగా నిర్ణయించబడినది:

1. మంచినీటి సరఫరా
2. భూగర్భ మురుగునీటి సరఫరా వ్యవస్థ
3. స్టార్మ్ వాటర్ డ్రైయిన్స్
4. అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్

పైన తెలిపిన వసతులతోపాటు పార్కుల అభివృద్ధి కూడా తప్పక చేపట్టవలసినదిగా భారతప్రభుత్వము వారు నిర్ణయించడమైనది.

ఇందు నిమిత్తం విజయవాడ నగరపాలక సంస్థ వారు తయారు చేసి సమర్పించిన సర్వీస్‌లెవెల్ ఇంప్రూవ్‌మెంట్ ప్లాన్స్ ఆధారముగా APUFIDC మరియు స్టేట్ మిషన్ డైరక్టరేట్, అమృత్ వారు 2015-16 సంవత్సరమునకు సంబంధించి రాష్ట్ర వార్షిక ప్రణాళిక (State Annual Action Plan) ను తయారుచేసినారు. సదరు వార్షిక ప్రణాళికను ది.21-10-2015న జరిగిన సమావేశము నందు 2015-16 సంవత్సరమునకు సంబంధించి విజయవాడ నగర వార్షిక ప్రణాళికను ఈ క్రింద చూపిన విధముగా ఆమోదించడమైనదని

మేనేజింగ్ డైరక్టర్, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ & ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి లేఖ నెం.1495/APUFIDC/ AMRUT / 2015, తేది.10.11.2015 ద్వారా తెలియజేసినారు.

| క్రమ సంఖ్య | పని వివరము | కేటాయించబడిన మొత్తము రూ ॥ కోట్లలో |
|---|---|---|
| 1 | మంచినీటి కుళాయి కనెక్షనుల ఏర్పాటు కొరకు | 22.50 |
| 2 | మంచినీటి సరఫరా డిస్ట్రిబ్యూషన్ లైన్లు మరియు కుళాయి కనెక్షనుల ఏర్పాటు కొరకు | 50.00 |
| 3 | పార్కుల అభివృద్ధి కొరకు | 1.00 |
| | **మొత్తము** | **73.50** |

అమృత్ గైడ్ లైన్స్ ప్రకారము విజయవాడ నగర జనాభా 10 లక్షలు కంటే ఎక్కువగా వుండుటవలన ప్రాజెక్ట్ ఖర్చు నందు 1) 33 1/3 శాతము కేంద్ర ప్రభుత్వ నిధులు 2) 20 శాతమునకు తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వ నిధులు 3) 46 2/3 శాతము నిధులను నగరపాలక సంస్థ భరించవలసియున్నది.

ది. 21-09-2015 న జరిగిన స్టేట్ లెవెల్ హై పవర్ స్టీరింగ్ కమిటీ (SHPSC) స్థానిక సంస్థలు వారి వాటాను సమకూర్చుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వ సహాయము పొందవచ్చునని లేదా ఈ క్రింది పద్ధతులలో సమకూర్చుకొనవలసినదిగా తీర్మానము చేసియున్నారు.

i) స్థానిక సంస్థల ఆదాయము సరిపడ వున్న యెడల వారి స్వంత నిధుల ద్వారా వారి వాటాను సమకూర్చుకొనుట.

ii) 14 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా స్థానిక సంస్థల వాటాను సమకూర్చుకొనుట.

iii) పై రెండు పద్ధతుల ద్వారా స్థానిక సంస్థల వాటా సమకూరని యెడల రాష్ట్ర ప్రభుత్వ సహాయం తీసుకొనుట ద్వారా వారి వాటాను సమకూర్చుకొనుట.

తదుపరి స్టేట్ లెవల్ హై పవర్ స్టీరింగ్ కమిటీ వారు పై విధముగా తెలియజేస్తూ స్థానిక సంస్థలు ఈ ప్రాజెక్ట్ చేపట్టుటకు తగిన సామర్థ్యము లేని యెడల సంబంధిత ప్రత్యేక సంస్థలు అనగా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ / A.P. అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లాంటి సంస్థల ద్వారా ప్రాజెక్ట్‌ను చేపట్టుటకు కౌన్సిల్ తీర్మానము పొంది స్థానిక సంస్థ, ప్రాజెక్ట్ చేపట్టు సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వం మధ్య ట్రై పార్మెట్ మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (MoU) చేసుకొనవలసియున్నది.

తదుపరి మిషన్ స్టేట్‌మెంట్ మరియు అమృత్ మార్గదర్శకాల ప్రకారము స్థానిక సంస్థల పరిధిలో 19 లక్ష్యాలు (మైల్ స్టోన్స్), రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో 17 లక్ష్యాలు మరియు స్థానిక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తముగా 18 లక్ష్యాలతో 11 రంగాలలో సంస్కరణలు చేపట్టవలసియున్నది.

పై తెలిపిన సంస్కరణలు నిర్ణీత కాల పరిధిలో అమలుచేయుటకు అంగీకారము తెలుపుతూ కౌన్సిల్ వారి ఆమోదము తెలుపవలసియున్నది.

తదుపరి మిషన్ స్టేట్‌మెంట్ మరియు అమృత్ మార్గదర్శకాల ప్రకారము పట్టణ సంస్కరణలు అమలుచేయుటకు, ప్రాజెక్ట్ చేపట్టుటకు స్థానిక సంస్థలు విస్తృత స్థాయిలో సామర్థ్యము (ఇండివిడ్యువల్ మరియు ఇన్‌స్టిట్యూషనల్ కెపాసిటీ బిల్డింగ్) పెంపొందించు కొనవలసియున్నది.

అమృత్ మార్గదర్శకాల ప్రకారం ఈ క్రింద చూపిన విభాగములు నిర్ణీత కాల పరిమితిలో శిక్షణ, విధుల నిర్వహణలో గుర్తింపు, శిక్షణ ద్వారా వ్యక్తిగత సామర్థ్యము పెంపుదల మరియు మానిటరింగ్ సామర్థ్యం పెంపుదల కొరకు కౌన్సిల్ వారు అనుమతి తెలుపవలసియున్నది.

| క్రమ సంఖ్య | డిపార్ట్‌మెంట్ పేరు |
|---|---|
| 1 | ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులు |
| 2 | ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ |
| 3 | ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ |
| 4 | టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ |
| 5 | అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ |

కావున పై తెలిపిన విషయములలో ఆమోదము కొరకు ఈ క్రింది విషయములు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

1. ప్రాజెక్ట్ ఖర్చు నందు 46.67% నిధులు విజయవాడ నగరపాలక సంస్థ స్వంత నిధుల ద్వారా కానీ, 14 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా కానీ, లేదా ఈ రెండు పద్ధతుల ద్వారా స్థానిక సంస్థల వాటా సమకూరని యెడల రాష్ట్ర ప్రభుత్వ సహాయం తీసుకొనుట ద్వారా కానీ, వారి వాటాను సమకూర్చుకొనుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

2. 2015-16 సంవత్సర రాష్ట్ర వార్షిక ప్రణాళిక నందు విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించిన రూ॥ 73.50 కోట్ల విలువ గల పనులు చేపట్టుటకు అవసరమగు సమగ్ర పథక నివేదికలను తయారు చేయవలసియున్నది. విజయవాడ నగరపాలక సంస్థ నందు మంచినీటి సరఫరా వ్యవస్థ, భూగర్భ మురుగునీటి సరఫరా వ్యవస్థ, స్ట్రామ్ వాటర్ డ్రైయిన్స్ మరియు అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్ అంతరాల పై డి.పి.ఆర్‌లు తయారు చేయుటకు స్థాయీ సంఘం నెం.340, తేది. 20.03.2015 వారి అనుమతితో టెండరు పద్ధతిపై M/s.NCPE ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నియమించుటమైనది. కావున ఈ పథకమునకు సంబంధించిన సమగ్ర పథక నివేదికను త్వరగా ప్రభుత్వము వారికి పంప వలసియున్నందున ఈ సమగ్ర పథక నివేదికలను తయారు చేయు పనిని కూడా ఈ సంస్థ వారికే అప్పగించి తయారు చేయించి ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

3. మిషన్ స్టేట్‌మెంట్ మరియు అమృత్ మార్గదర్శకాల ప్రకారము స్థానిక సంస్థల పరిధిలో 19 లక్ష్యాలు (మైల్ స్టోన్స్), రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో 17 లక్ష్యాలు మరియు స్థానిక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తముగా 18 లక్ష్యాలతో 11 రంగాలలో సంస్కరణలు చేపట్టుటకు విజయవాడ నగరపాలక సంస్థ అంగీకారము తెలుపుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

4. మిషన్ స్టేట్‌మెంట్ మరియు అమృత్ మార్గదర్శకాల ప్రకారము అన్ని డిపార్టుమెంటులలో వ్యక్తిగత సామర్థ్యము పెంపొందించుకొనుటకు నిర్ణీత కాల పరిమితిలో శిక్షణ, విధుల నిర్వహణలో గుర్తింపు, మానిటరింగ్ సామర్థ్యము పెంచుకొనుటకు అవసర్మైన చర్యలు తీసుకొనుటకు విజయవాడ నగరపాలక సంస్థ వారి అంగీకారము తెలుపుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

పై తెలిపిన నాలుగు అంశములు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E9-134307/2015)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.529, తేది: 29-1-2016 నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

8/8 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జి.ఓ.ఎమ్.ఎస్. నెం.49, ఐ & సి.ఎ.డి (సి.డబ్ల్యూ : రిఫామ్స్) డిపార్టుమెంటు, తేది: 2-3-2009 ద్వారా ఏర్పాటు చేయబడిన చీఫ్ ఇంజనీర్సు కమిటీ వారు తేది: 10-6-2015 న సమావేశమై 2015-16 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు. చీఫ్ ఇంజనీర్సు కమిటీ వారు ప్రొసీడింగ్స్ నెం.ENC/IWP&M/E.E-1/DEE-1/DEE-2/AEE/SOR.2015-16/Vol.3, dt.16-7-2015 నందు 2015-16 సంవత్సరమునకు సంబంధించిన రేట్లను వెబ్‌సైట్ ద్వారా విడుదల చేసినారు.

చీఫ్ ఇంజనీర్సు కమిటీ వారు 2015-16 సంవత్సరమునకు ప్రొసీడింగ్స్ నెం.ENC / IWP&M / EE-1 / DEE-2 / AEE / SOR.2015-16 / Vol.3, dt.16-7-2015 ద్వారా నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను కౌన్సిలు వారి ముందుంచుచూ సదరు రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ తయారుచేయు అంచనాలలో అమలుపరచుటకు కౌన్సిలు వారికి తెలియపరచుచూ ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.CE-150557/2015)

9/9 - విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుధ్ధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్వా / సియంఇవై గ్రూపులలో సుమారు 2984 మంది వర్కర్లు కౌన్సిల్ వారి తీర్మానము నెం.88, dt.07-05-2015 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుతున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు 2984 మంది వర్కర్లు మాత్రమే విధులు నిర్వహించుచున్నారు. సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్ధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి యింటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట, డ్రెయిన్లు నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకు గాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడడమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుధ్ధ్య పనులు సుమారుగా 2984 వర్కర్లు, 443 గ్రూపులుగా ఏర్పడి కార్పోరేషను వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి పారిశుధ్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు గ్రూపుల యొక్క ఒక సంవత్సరము కాంట్రాక్టు పీరియడ్ అనగా ది.1-4-2015 నుండి ది.31-3-2016 వరకు కౌన్సిలు వారి తీర్మానము నెం.88, dt. 07-05-2015 ప్రకారము ది.31-3-2016 తో ముగియనున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.279, తేది : 31-12-2015 ప్రకారం ఔట్ సోర్సింగ్ వర్కు ప్రకారం రాష్ట్రం మొత్తం ఒకే పద్ధతిలో సర్వే నిర్వహించి, టెండర్ ప్రకియ నిర్వహించి, పారిశుధ్ధ్య పనుల నిర్వహణ ఏజెన్సీలకు అప్పగించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు. సదరు ఉత్తర్వులను రికార్డుచేస్తూ, విజయవాడ నగరపాలక సంస్థ నందు కూడా అమలుపరచవలసినదిగా కౌన్సిల్ వారి తీర్మానము నెంబర్లు: 536, 354, 407 మరియు 505, తేది: 29-01-2016 నందు తీర్మానించియున్నారు.

సదరు తీర్మానముల ప్రకారము పారిశుధ్ధ్య పనులు నిర్వహణను ఏజెన్సీలకు అప్పగించవలసియున్నది. కావున 59 శానిటరీ డివిజన్ల యందు నివాసము, నివాసేతర మరియు వాణిజ్య సముదాయముల అసెస్మెంట్ సర్వే నిర్వహించవలసియున్నది. సర్వే నిమిత్తము మెస్సర్స్ విజన్ ఇండియా, గుడివాడ, కృష్ణా జిల్లా వారికి అప్పగించడమైనది. సర్వే నిర్వహించి రిపోర్టు తయారుచేసి ప్యాకేజీలుగా విభజించి టెండర్ ప్రక్రియ నిర్వహించి పారిశుధ్ధ్య పనుల నిర్వహణ బాధ్యత ఏజెన్సీలకు అప్పగించవలసియున్నది.

అందులకు షుమారుగా 5 నెలలు వ్యవధిపట్టును. కావున, ఈ యొక్క 5 నెలలకుగాను అనగా ది.01-04-2016 నుండి 31-08-2016 వరకు పాత పద్ధతిలో అనగా 443 గ్రూపుల ద్వారా 2984 మంది వర్కర్లను కొనసాగించుచూ పారిశుద్ధ్య పనులు వివిధ శానిటరీ డివిజన్ల యందు ఎటువంటి ఆటంకము లేకుండా నిర్వహించవలసియున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పాత పద్దతి ద్వారానే అనగా 443 గ్రూపుల ద్వారా 2984 మంది డ్వాక్రా / సి.యం.ఇ.వై. వర్కర్ల ద్వారా మరియొక 5 నెలలు అనగా ది.01-04-2016 నుండి 31-8-2016 వరకు కొనసాగించుటకు అందులకు అగు వ్యయము షుమారు రూ.20 కోట్లు మంజూరు చేయవలసినదిగాను, 2016-17 సం.ములకు డ్వాక్రా / సి.యం.ఇ.వై. వర్కర్ల వేతనము క్రింద రూ.42 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియూ కావున సదరు మొత్తమును వేతనములుగా చెల్లించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.F15-113014/2015)

10/10- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రమును పునరుద్దరించుటకుగాను యూత్ అడ్వాన్స్‌మెంట్ టూరిజం మరియు కల్చరల్ (C&C) డిపార్టుమెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి జి.ఓ.ఆర్.టి. నెం.61, తేది: 05-03-2016న రూ. 400.00 లక్షలు ప్రభుత్వ నిధులు మంజూరు చేసియున్నారు.

మంజూరు అయిన ఈ నిధులతో కళాక్షేత్రములోని ఆడియో సిస్టమ్‌ను, గోడలను మరియు సీలింగ్‌కు ఎకోస్టిక్స్ వేయుటకు, స్టేజీ లైటింగ్ మెరుగుపరచుటకు మరియు నూతన సీటింగ్ ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయటమైనది.

సాంస్కృతిక శాఖ వారు ఈ నిధులు విడుదల చేయుచూ ఈ దిగువ పేర్కొనబడిన సూచనలు సాంస్కృతిక శాఖ మరియు నగరపాలక సంస్థ సంయుక్తముగా మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ / అగ్రిమెంట్ చేయవలసినదిగా కోరియున్నారు.

1. విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారు తుమ్మలపల్లి కళా క్షేత్రమును ఎప్పటికప్పుడు ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించవలెను.
2. విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారు సాంస్కృతిక డిపార్టుమెంట్ వారితో కలిసి జాయింటు కమిటీ ఏర్పాటుచేసి ప్రమాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, ఆడిటోరియంను ఉన్నత ప్రమాణాల కనుగుణంగా తీర్చిదిద్దవలెను.
3. సాంస్కృతిక శాఖ నిధులు సమకూర్చుట వలన కొన్ని సంవత్సరములపాటు, సంవత్సరములో కొన్ని రోజులు ఆడిటోరియంను సాంస్కృతిక శాఖ వారికి మరియు రాష్ట్ర ప్రభుత్వము వారికి ఉచితముగా యివ్వవలెను.

కావున, సదరు పనిని చేపట్టుటకుగాను ఈ కార్యాలయపు నోటీసు CE No.18/VMC/AE/2015-16, Dt.10-03-2016 న టెండర్లు పిలుచుట జరిగినది. ఈ విషయము సమాచారము నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఇ11-115074/2016)

11/11- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రకాశం రోడ్డు మరియు గోపాల రెడ్డి రోడ్ల మధ్య వున్న ఎన్.టి.ఆర్. పార్కింగ్- కమ్-కమర్షియల్ కాంప్లెక్సును భవిష్యత్ అవసరముల దృష్ట్యా అదనముగా మరియొక రెండు అంతస్తులు గుడ్‌విల్ మరియు ఓపెన్ ఆక్షన్ ద్వారా నిర్మించుటకు పరిపాలనా ఆమోదము కొరకు రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరడమైనది. అందుపై ఎం.ఏ., అండ్ యు.డి. డిపార్టుమెంట్, ఆంధ్రప్రదేశ్ వారు మెమో నెం.45210/Budget.2/2015, Dt.15-02-2016 నందు రూ.9.97 కోట్లకు పరిపాలనా ఆమోదము ఇచ్చియున్నారు.

సదరు పనిని చేపట్టుటకుగాను ఈ కార్యాలయపు నోటీసు CE No.16 / VMC / CDB / AE / 2015-16, Dt.17-02-2016 న టెండర్లు పిలుచుట జరిగినది. సదరు టెండర్లను కమీషనరేట్ ఆఫ్ టెండర్స్, హైదరాబాద్ వారికి సాంకేతిక నిర్ణయము కొరకు పంపుట జరిగినది.

కావున, ఈ విషయము సమాచారం నిమిత్తము మరియు కౌన్సిల్ వారికి తెలియపర్చు నిమిత్తం ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ.ఇ.3-106134/2013)

12/12 - విజయవాడ నగరము నందు కనకదుర్గ గుడి వద్ద ఫ్లై ఓవరు నిర్మాణము త్వరలో ప్రభుత్వము చేపట్టుచున్నది. ట్రాఫిక్‌ను మళ్ళించుటకు ఈ క్రింది ప్రతిపాదనలు పోలీసు డిపార్టుమెంటు వారు సూచించడమైనది.

1. హైదారాబాదు నుండి విశాఖపట్నం వైపు వెళ్ళవలసిన భారీ వాహనములు ఇబ్రహీంపట్నము, నూజివీడు మీదుగా హనుమాన్ జంక్షన్‌కు మళ్ళించుట.

2. నగరములోకి వచ్చే వాహనములు గొల్లపూడి నుండి నైనవరం ఫ్లై ఓవర్ ఇన్నర్‌రింగు రోడ్డు మీదుగా రామవరప్పాడు మళ్ళించుట.

3. సిటీ ట్రాఫిక్ నైనవరం ఫ్లై ఓవర్, ఇన్నర్ రింగు రోడ్డు, నందమూరి నగర్, సింగ్‌నగర్ ఫ్లై ఓవర్, సి.కె. రెడ్డి రోడ్డు, బి.ఆర్.టి.యస్. రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్‌రోడ్డుకు మళ్ళించుట.

పై సూచిక 2 మరియు 3 లలో ట్రాఫిక్ మళ్ళింపునకు ఈ క్రింది ప్రధాన రహదార్లు మరియు అంతర్గత రహదార్లు వెడల్పుచేసి అభివృద్ధిపరుచుటకు 15 రహదార్లు సర్కిల్-1 మరియు సర్కిల్-2 పరిధిలో గుర్తించడమైనది. వాటి వివరములు

| Sl. No. | Name of work | Estimate value (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Improvement and Widening of Venkateswara Foundry Road at 28th Division. | 40.00 |
| 2 | Improvement of Ganapathi Rao Road. | 23.00 |
| 3 | Improvement of Yerrakatta Road from Chitti Nagar Junction to Frizer peta ROB Junction. Ganapathi Rao Road. | 45.00 |
| 4 | Improvement and Widening of RTC work Shop Road Junction. | 198.00 |
| 5 | Improvement and Widening of Urmila Subba Rao Nagar Road from Bye-Pass Road junction to Kabela Road Junction at 29th Division. | 75.00 |
| 6 | Improvement and Widening of Kabela Road from Urmila Subba Rao Nagar Road Junction to Ambedkar Road Junction. | 60.00 |
| 7 | Improvement and Widening of Joji Nagar Donka Road from Bye-Pass Road Junction to Kabela Road Junction. | 70.00 |
| 8 | Improvement and Widening of Krambay Road from NH-9 to Bye-Pass Road Junction. | 150.00 |
| 9 | Improvement and Widening of KT Road from Milk Project to Nehru Bomma Centre. | 175.00 |
| 10 | Providing BT with Hot Mix Process to CK Reddy Road from Meesala Raja Rao Bridge to Municipal Limits in 50th Division. | 85.87 |
| 11 | Widening and Improvement to Nunna Road from Pipula Road Junction to NSC Bose Nagar DP Station (Santhosh Theater side) | 164.55 |
| 12 | Widening and providing BT to Nandamuri Nagar main Road from Nunna Road (Saibaba Temple) to Inner Ring Road. | 140.00 |
| 13 | Providing BT with Hot Mix Process to C.K. Reddy Road from Meesala Rajeswara Rao Bridge to Eluru Locks. | 80.00 |

| | | |
|---|---|---|
| 14 | Widening and providing BT to New R.R. Pet main Road from Nuzividu Road (Dabakotla Road Junction) to Yerrakatta ramp via New R.R Pet & old R.R.Pet | 310.00 |
| 15 | Providing BT with HOT Mix Process to BRTS Road from Meesala Rajeswara Rao Bridge to Padavala Revu Junction. | 250.35 |
| **Grand Total** | | **1866.77** |

పైన తెలిపిన రహదార్ల అభివృద్ధికి రూ.1866.77 లక్షలు అంచనాలు రూపొందించడమైనది. కమీషనర్, నగరపాలక సంస్థ విజయవాడ వారు లెటర్ నెం.ఆర్.సి. సి.ఇ-141032/15/ ఫ్లై ఓవరు / 2015, ది.27-08-2015 ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ, యం.ఏ & యు.డి. వారిని నిధులు విడుదల చేయవలసినదిగా కోరడమైనది.

ది.29-08-2015 న స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ శాంబాబ్, ఐ.ఎ.ఎస్ గారి అధ్యక్షతన జిల్లా కలెక్టరు క్యాంపు ఆఫీసు నందు జరిగిన సమావేశమునందు, పోలీసు కమీషనర్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ తదితర అధికారులను పై పనులను వెంటనే మొదలు పెట్టవలసినదిగా ఆదేశించుట జరిగినది. దుర్గగుడి వద్ద ఫ్లై ఓవరు పనులు మరికొద్ది రోజుల్లో మొదలగు కారణముగా, పైన తెలిపిన 15 పనులు అత్యవసరముగా చేపట్టవలసియున్నందున, సదరు పనులు అత్యవసర దృష్ట్యా కౌన్సిలు వారి అనుమతికి లోబడి మంజూరు చేయుచూ వెంటనే టెండర్లు పిలువ వలసినదిగా ఆదేశించిన మేయరు గారి చర్యను రాటిఫై చేయుటకు కౌన్సిలు వారి ముందుంచడమైనది.

తదుపరి గవర్నమెంటు వారు జి.ఓ.యం.యస్. నెం.601 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంటు డిపార్ట్‌మెంటు, తేది.15-09-2015 ద్వారా రూ.1866.77 లక్షలకు పరిపాలనాపరమైన అనుమతిని మంజూరు చేసియున్నారు. సదరు మొత్తమును Transport, Roads & Buildings (NH) Department వారి B.E 2015-16 నుండి ఖర్చు చేయవలసినదిగా తెలిపియున్నారు.

కావున గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యలను ర్యాటిఫికేషన్ కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(CE-141032/2015)

13/13 - విజయవాడ నగరము నందలి కనకదుర్గ గుడి వద్ద ఫ్లై ఓవరు నిర్మాణము చేపట్టు నిమిత్తము విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు మరియు R & B (NH) మరియు పోలీసు అధికారులచే చేపట్టబడిన సంయుక్త పర్యవేక్షణ దరిమిలా, ఫ్లై ఓవరు మార్గము నందు పునాదులకు ఆటంకము కానున్న కొన్ని మంచినీటి పైపు లైనులను మరియు ఇతర కొన్ని అవరోధములు గుర్తించుట జరిగినది. సదరు 11 పనులలో పైపు లైన్ల మళ్ళింపు మరియు మార్గ మధ్యములోనున్న మరికొన్ని విగ్రహములు, ప్రహరీలు, ప్రజా మరుగుదొడ్లు, ఇతర కట్టడములు కూడ తొలగించి ప్రక్కకు జరుపుటకుగాను రూ.232 లక్షలతో అంచనాలు చేయుట జరిగినది. సదరు వివరములు ఈ క్రింది విధముగానున్నవి.

| Sl. No. | Name of work | Estimate value (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Providing 900mm Dia D.I. Pumping main line from Head water works to Radham Centre in Place of 900mm Dia PSC Pumping main on NH9 | 448.00 |
| 2 | Providing 900mm Dia D.I. Pumping main line from Head water works to Place of 900mm Dia PSC Pumping main line (8 MGD). | 468.80 |
| 3 | Providing 800mm Dia D.I. Pumping main line from Head water works to Radham Center in Place of 675 mm Dia CI pumping main line (SMGD). | 371.00 |

| | | |
|---|---|---|
| 4 | Improvements to junctions at Road intersections in between Venkateswara Foundry Junction and Rajiv Gandhi Park along the alignment of Fly-Over. | 232.00 |
| 5 | Providing 300 mm dia D.I. Pumping main line in place of 200 mm dia AC main line from Head Water works to Kotteti Kotaiah Street (5MGD). | 34.00 |
| 6 | Providing 200 mm dia D.I. Pumping main line from low level GLSR to Arjun Street Booster in place of 150 mm dia CI pipe line (5MGD). | 24.00 |
| 7 | Providing 800 mm dia D.I. Pumping main line from Ashoka Pillar to Pushkar Ghat Water works (5MGD) | 70.00 |
| 8 | Providing 500 mm dia D.I. Pumping main line from Head Water works to low level GLSR in place of 450 mm dia CI main line (5MGD). | 84.00 |
| 9 | Providing 1000 mm dia D.I. Pumping main line from Irrigation Guest House to Radham Centre | 180.00 |
| 10 | Providing 300 mm dia D.I. Pumping main line from Prakasam Barrage to New RTC Bus stand. | 127.50 |
| 11 | Shifting of utilities like Bus shelters, public toilets, compound walls, statues, pump rooms and other public structures. | 193.00 |
| | **Grand Total** | **2232.30** |

పై నుదహరించిన అంచనాల వివరములను తెలియపరచుచూ విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ వారి లెటర్ నెం.ఆర్.సి.సి.ఇ-141033/2015 ది.27-08-2015 ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ, యం.ఏ & యు.డి. వారిని నిధులు విడుదల చేయవలసినదిగా కోరడమైనది.

ది.29-08-2015 న స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ శాంబాబ్, ఐ.ఎ.ఎస్ గారి అధ్యక్షతన శ్రీయుత జిల్లా కలెక్టరు క్యాంపు ఆఫీసు నందు జరిగిన సమావేశమునందు, పోలీసు కమీషనర్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ తదితర అధికారులను పై పనులను వెంటనే మొదలు పెట్టవలసినదిగా ఆదేశించుట జరిగినది.

దుర్గ గుడి వద్ద ఫ్లై ఓవరు పనులు మరికొద్ది రోజుల్లో మొదలగు కారణముగా, పైన తెలిపిన 11 పనులు అత్యవసరముగా చేపట్టవలసియున్నందున, పరిపాలనా మంజూరు చేయుచూ, టెండర్లు పిలువవలసినదిగా ఆదేశములను కోరినందున, సదరు పనులు అత్యవసర దృష్ట్యా కౌన్సిలు వారి అనుమతికి లోబడి మంజూరు చేయుచూ వెంటనే టెండర్లు పిలువవలసినదిగా ఆదేశించిన మేయరు గారి చర్యను రాటిఫై చేయుటకు కౌన్సిలు వారి ముందుంచడమైనది.

తదుపరి గవర్నమెంటు వారు జి.ఓ.యం.యస్. నెం.194 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంటు డిపార్టమెంటు, తేది.03-09-2015 ద్వారా రూ.2232.30 లక్షలకు పరిపాలనాపరమైన అనుమతిని మంజూరు చేసియున్నారు. సదరు మొత్తమును Transport, Roads & Buildings (NH) Department వారి B.E 2015-16 నుండి ఖర్చు చేయవలసినదిగా తెలిపియున్నారు.

సదరు మొత్తమును జి.ఒ.యం.ఎస్.నం.240, (Municipal Administration & Urban (BUD) Department, తేది.30-10-2015 నందు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌వారు కమీషనర్ నగరపాలక సంస్థకు రూ.2232.30 లక్షలు నిధులు విడుదల చేయుదురని మరియు సదరు మొత్తమును నిర్దేశిత పనులకు మాత్రమే ఉపయోగించ వలయునని తెలిపియున్నారు..

కావున గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యలను ర్యాటిఫికేషన్ కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(CE-141033/2015)

14/14-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.496, తేది: 14-07-2015 ద్వారా 2015-16 సంవత్సరమునకు నాన్-ప్లాన్ గ్రాంటు క్రింద 2015-16 బడ్జెట్ కేటాయింపుల క్రింద పురపాలక మరియు నగరపాలక సంస్థలకు బేసిక్ గ్రాంటు మొదటి వాయిదాగా రూ.174.46 కోట్లు 14వ ఆర్థిక సంఘము నిధులను కేటాయించుచూ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారిని తగిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది.

డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వుల నెం.8399/2015/B3, Dt.29-08-2015 ప్రకారము 14వ ఆర్థిక సంఘము వారు స్థానిక సంస్థలకు 2015-16 సంవత్సరమునకు జనరల్ బేసిక్ గ్రాంట్ నిధులు మంజూరు చేసినారు. బేసిక్ గ్రాంట్‌ను జమ చేసికొని, ఖర్చు పెట్టుటకు గవర్నమెంట్ వారి నుంచి మార్గ దర్శకములు మరియు ఆదేశములు వచ్చు వరకు వేచి ఉండవలసినదిగా కోరియున్నారు.

2015-16 జనరల్ బేసిక్ గ్రాంట్ క్రింద 14వ ఆర్థిక సంఘ నిధులలో ప్రతిపాదనలు రూ.1189.00 లక్షలకు తయారుచేసి కౌన్సిల్ వారి సి.ఆర్. నెం.330, ది.03-11-2015 ద్వారా కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , హైదరాబాద్ వారికి లెటర్ నెం.V1-CDB-141490/2015, తేది:08-01-2016 ద్వారా ఆమోదము కొరకు పంపడమైనది.

ఈ జనరల్ ఫెర్ఫార్మెన్స్ గ్రాంట్ క్రింద నిధులు పొందుటకు అమలు చేయవలసిన షరతులలో సర్వీస్ లెవెల్ బెంచ్ మార్కింగ్ ఒకటి. కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ వారి D.O.Lr.Roc.No.4376/SLB/2015-B3, Dt.11-03-2016 నందు 4 సర్వీస్ సెక్టారులకు సంబంధించి 2015-16 సంవత్సరమునకు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ వారి సూచికలు (Indicators) మరియు 2016-17 సంవత్సరమునకు లక్ష్యములు (Targets) నిర్ణయించుకొని సదరు లక్ష్యములను కౌన్సిల్ వారి ఆమోదముతో పంపవలసినదిగా కోరియున్నారు. దానిపై 14th Finance Commission - Declaration of Service Level Standards - Notification Format (2015-16) ను తయారు చేయడమైనది. (Annexure నందు జత చేయడమైనది).

14వ ఆర్థిక సంఘ నిబంధనల ప్రకారము 4 సర్వీసు సెక్టారులలోని పూర్తి చేయవలసిన లక్ష్యములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి గెజిట్‌లో పొందుపరచుటకు కౌన్సిల్ వారి ఆమోదముతో పంపవలసినదిగా D.O. Letter ది.11-3-2016 ద్వారా కమీషనర్ మరియు డైరక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ ఆఫీసు వారు కోరియున్నందున సదరు Declaration of Service Level Standards - Notification Format 2015-16 ను కౌన్సిల్ వారి ముందుస్తు ఆమోదముతో ఆఫీసు వారు తీసుకున్న ముందస్తు చర్యలకు ర్యాటిఫికేషన్ కొరకు ఉంచిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

(Rc.CDB-141490/2015)

15/15- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం.18, ది.10-02-2016 లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు, కరువు భత్యము 8.908% నుండి 12.052% వరకు పెంచుతూ, ది.01-01-2015 నుండి 29-02-2016 వరకు ప్రావిడెంటు పండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-03-2016 జీతము నుండి నగదు రూపములో ఏప్రియల్ 1వ తేదీన పెంచిన కరువు భత్యమును చెల్లించుటకు ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన జి.ఓ.ను రికార్డు చేయుటకుగాను గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవచడమైనది.

(Rc.C1-120905/2015 E No.18700)

16/16- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.189, ది.31-12-2015 నందు అందరు పింఛనుదారులకు మెడికల్ అలవెన్సును రూ.300/-లకు పెంచుతూ, జనవరి, 2016వ నెలలో చెల్లించు డిసెంబరు, 2015 నెల పింఛనుతో చెల్లించవలసినదిగా ఆదేశించినారు.

గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.19, ది.11-02-2016 నందు అందరు పింఛనుదారులకు ది.01-01-2015 నుండి సవరించవలసిన డియర్‌నెస్ రిలీఫ్‌ను 8.908% నుండి 12.052% వరకు పెంచుతూ, సదరు పెరిగిన డియర్‌నెస్ రిలీఫ్‌ను ఏప్రియల్, 2016 నెలలో చెల్లించు మార్చి, 2016వ నెల పింఛనుతో కలిపి చెల్లించవలసినదిగా ఆదేశించినారు.

కావున, గవర్నమెంటు వారు జారీ చేసిన ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థలోని అందరు సర్వీసు పింఛనుదార్లు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను, జి.ఓ.ను రికార్డు చేయుటకుగాను గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవవడమైనది.

(Rc.C11-135320 / 2015)

17/17- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.39, ది.08-03-2016 నందు సర్వీసు పింఛనుదారులు మరియు కుటుంబ పింఛనుదారులు మరణించిన సందర్భములో వారి వారసులకు డెత్ రిలీఫ్ (మట్టి ఖర్చులు) క్రింద చెల్లించే కనీస మొత్తము రూ.10,000/-లు నుండి రూ.15,000/-లకు పెంచుతూ ప్రభుత్వము వారు ఉత్తర్వులు జారీచేస్తూ సదరు ఉత్తర్వులు ది.08-03-2016 నుండి అమలులోనికి వచ్చు విధముగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

సదరు ప్రభుత్వ ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థ నందలి అందరు పింఛనుదారులకు అమలుపరచు నిమిత్తము రికార్డు చేయుటకుగాను కౌన్సిలు వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (జి.ఓ.నకలును జతపరచడమైనది.)

(Rc.C11-116311/2016)

18/18- 10వ పే- రివిజన్ కమీషన్ సిఫార్సులను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఉద్యోగులకు మంజూరు చేసిన వివిధ అలవెన్సులను పెంచుతూ మరియు ఉద్యోగుల సంక్షేమమునకు సంబంధించి ఈ క్రింది ఉత్తర్వులను జారీ చేసినారు. మరియు సదరు ఉత్తర్వుల కాపీలను కమీషనరు, నగరపాలక సంస్థ వార్లకు పంపియున్నారు.

1) జి.ఓ.యం.యస్ నెం.150, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ.అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు రివైజుడు పే స్కేల్సు, 2015కు సంబంధించి ట్రావెలింగ్ ఆన్‌టూర్ అలవెన్సును వెంటనే అమలులోనికి వచ్చువిధముగా ఉత్తర్వులు జారీచేసినారు.

2) జి.ఓ.యం.యస్ నెం.151, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు రివైజుడు పే స్కేల్సు, 2015కు సంబంధించి ట్రాన్స్‌ఫర్ ట్రావెలింగ్ అలవెన్సు ఆన్‌టూర్ అలవెన్సును వెంటనే అమలులోనికి వచ్చువిధముగా ఉత్తర్వులు జారీచేసినారు.

3) జి.ఓ.యం.యస్ నెం.152, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు రివైజుడు పే స్కేల్సు, 2015కు సంబంధించి మొత్తము సర్వీసులో ఇండియాలో ఎక్కడికైనా ఒక్కసారి యల్.టి.సి. పై వెళ్లుటకు పర్మిషన్ ఇచ్చుచూ ది.01-12-2015 నుండి అమలులోనికి వచ్చే విధముగా ఉత్తర్వులు జారీచేసినారు.

4) జి.ఓ.యం.యస్ నెం.157, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు రివైజుడు పే స్కేల్సు, 2015కు సంబంధించి కొన్ని కేటగిరీలకు రిస్క్ అలవెన్సును మంజూరు చేయుచూ ది.01.12.2015 నుండి అమలులోనికి వచ్చే విధముగా ఉత్తర్వులు జారీచేసినారు.

5) జి.ఓ.యం.యస్ నెం.159, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు కన్వేయన్సు అలవెన్సు నందు అంగవైకల్యము మరియు అంధత్వము కలిగిన ఉద్యోగులకు అలవెన్సును ది.01.12.2015 నుండి పెంచుతూ ఉత్తర్వులు జారీచేసినారు.

6) జి.ఓ.యం.యస్ నెం.160, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు కన్వేయన్సు అలవెన్సు నందు మోటారు కారు / మోటారు సైకిల్/ బై సైకిలు మెయింటెనెన్స్ నిమిత్తము ఉద్యోగులకు అలవెన్సును ది.01.12.2015 నుండి పెంచుతూ ఉత్తర్వులు జారీచేసినారు.

7) జి.ఓ.యం.యస్ నెం.161, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు స్టిచ్చింగ్ చార్జీలను రోనియో ఆపరేటర్లు, జామేదార్లు, డ్రైవర్లు, క్లాస్- 4 / లాస్ట్ గ్రేడ్ ఉద్యోగులకు మరియు వర్క్ ఛార్జ్డ్ ఉద్యోగులకు రూల్సు ప్రకారము అర్హాత కలిగియున్న ఉద్యోగులందరికి అలవెన్సు వెంటనే అమలులోనికి వచ్చువిధముగా ఉత్తర్వులు జారీచేసినారు.

8) జి.ఓ.యం.యస్ నెం.166, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు స్లాటర్ హౌస్ అలవెన్సును ది.01.12.2015 నుండి పెంచుతూ ఉత్తర్వులు జారీచేసినారు.

9) జి.ఓ.యం.యస్ నెం.170, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు ఆఫీసు అలవెన్సు మరియు మెయింట్నెన్స్ అలవెన్సును ది.01.12.2015 నుండి పెంచుతూ ఉత్తర్వులు జారీచేసినారు.

10) జి.ఓ.యం.యస్ నెం.171, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు వివిధ డిపార్టుమెంటులలో అనేక కేటగిరిలలో పనిచేయుచున్న సిబ్బందికి స్పెషల్‌పేను ది.01.12.2015 నుండి పెంచుతూ ఉత్తర్వులు జారీచేసినారు.

11) జి.ఓ.యం.యస్ నెం.175, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.11-12-2015 నందు యూనిఫామ్ అలవెన్సు మరియు యూనిఫామ్ మెయింట్నెన్స్ అలవెన్సును ది.01.12.2015 నుండి పెంచుతూ ఉత్తర్వులు జారీచేసినారు.

12) జి.ఓ.యం.యస్ నెం.5, ఫైనాన్స్ (హెచ్.ఆర్.VI- టి.యఫ్.ఆర్.-ఎ. అండ్ యల్. - టి.ఎ.) డిపార్టుమెంటు ది.08-01-2016 నందు రెంట్ ఫ్రీ క్వార్టర్స్‌కు బదులుగా అదనపు హౌస్ రెంట్ అలవెన్సును ది.01.12.2015 నుండి వర్తింపజేయుచూ ఉత్తర్వులు జారీచేసినారు.

13) జి.ఓ.యం.యస్ నెం.213, హోమ్ (యస్.సి.ఎ) డిపార్టుమెంటు ది.12-09-2013 నందు పోలీసు మరియు ఫైర్ సర్వీసు నందు ప్రముఖ సేవలకు గాను పతాక గ్రహీతలకు రికరింగ్ మరియు నాన్ రికరింగ్ గ్రాంటు పెంచుతూ వెంటనే అమలులోనికి వచ్చువిధముగా ఉత్తర్వులు జారీచేసినారు.

పై ప్రభుత్వ ఉత్తర్వులు రికార్డు చేయుటకు మరియు అమలు పరచుటకు కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్‌సి.సి1-120905/2015 (E No-18700)

**<u>విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, ఎమ్.ఎల్.ఏ., విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గము మరియు స్థాయీ సంఘ సభ్యులైన శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, శ్రీమతి షేక్ సహేరాబాను, శ్రీమతి కొరికాని అనూరాధ, శ్రీమతి నాగోతి నాగమణి మరియు శ్రీమతి పిరియా జగదాంబ గార్లచే ప్రవేశపెట్టిన ప్రతిపాదన:</u>**

19/19- స్థానిక 53వ డివిజను రామకృష్ణాపురంలో ప్రజల అవసరాల కొరకు నూతనముగా కమ్యూనిటీ హాలు నిర్మాణము జరుగుతుంది. ఈ నిర్మాణం త్వరలో పూర్తి కాబడుతుంది. కనుక నూతనముగా నిర్మాణం చేపడుతున్న కమ్యూనిటీ హాలుకు డివిజనులో పలు సేవలను అందించిన కీ.శే. శ్రీ గొట్టుముక్కల వెంకట రామరాజు గారి జ్ఞాపకార్ధం వారి పేరున నామకరణం చేయవలసినదిగా ప్రజలు కోరుచున్నారు.

కనుక, ప్రజల కోరిక ననుసరించి 53వ డివిజనులో నిర్మాణం చేపడుతున్న "కమ్యూనిటీ హాలు" కు కీ.శే. శ్రీ గొట్టుముక్కల వెంకట రామరాజు గారి పేరున నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**(కౌన్సిల్ వారి తీర్మానము నెం.537, తేది: 29-1-2016 నందు వాయిదా వేయడమైనది)**

**<u>శ్రీ బోండా ఉమామహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్.ఎల్.ఏ. గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.453, తేది: 29-01-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు. క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.19, తేది: 14-03-2016 నందు "సింగ్‌నగర్ ఎన్.టి.ఆర్. సర్కిల్" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ తీర్మానించి, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు</u>:-**

20/20- 55వ డివిజను నందు పైపుల రోడ్డు జంక్షన్‌ను "NTR సర్కిల్" గా పేరు మార్పు చేయవలసినదిగా స్థానికులు చాలా కాలంగా కోరుచున్నారు.

కనుక ప్రజల కోరికననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, స్వర్గీయ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు గారి సేవలకు గుర్తింపుగా పైపుల రోడ్డు జంక్షన్‌ను "NTR సర్కిల్" గా పేరు మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

21/21- విజయవాడ నగరంలో రిజిస్టర్ చేయబడిన డ్వాక్రా మహిళా పొదుపు సంఘాలకు బ్యాంకుల ద్వారా తీసుకున్న లింకేజీ ఋణాలను ఋణమాఫీ ద్వారా 3 విడతలుగా లక్ష రూపాయల వరకు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినది. ప్రస్తుతం మొదటి దశలో ఒక్కొక్క డ్వాక్రా పొదుపు సంఘమునకు ఋణ మాఫీ చేయబడి 2 సంవత్సరముల కాల వ్యవధి ముగుస్తుంది. కావున మిగిలిన ద్వితీయ, తృతీయ దశలలో ఋణాలు మాఫీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

22/22- 42వ డివిజనులో ఉన్న జింఖానా మైదానమును చుట్టు ప్రక్కల ప్రజలందరూ ఉదయం వాకింగ్ చేసుకొనుటకు మిగిలిన టైమ్‌లో వివిధ రకముల ఆటలు ఆడుకొనుటకు మాత్రమే ఉపయోగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

23/23- 42వ డివిజనులోని సాంబమూర్తి రోడ్డు నందు 2003 సం. నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకి అనుగుణంగా నగరపాలక సంస్థ లీజుకి యిచ్చిన డూండి ప్రాజెక్టు వారి లీజును యిచ్చినదానికి భిన్నంగా వాడుటవలన వారికి యిచ్చిన లీజును రద్దుపరచి ఆ స్థానంలో ఆ స్థలము నందు 10 x 10 షాపులు కట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

24/24- 42వ డివిజనులోని ఏలూరు కాలువ గట్టున గత 12 సం.లుగా రోడ్డు పైనే నివసించుచున్న ప్రజల వలన ఈ రహదారి వెంట వెళ్ళు ప్రజలు తీవ్ర యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు. వీరి వలన యిక్కడ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండుటయే కాక అసాంఘిక శక్తులకు నిలయంగా మారి రాత్రిపూట వెళ్లేవారికి రక్షణ లేకుండా పోవుచున్నది. కావున వీరిని యిక్కడి నుండి తొలగించి పక్కా గృహములు కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

25/25- 4వ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో నివసించే ప్రజలకు ఇంటి పన్నులు వారి పేరు మీద లేక ఇబ్బంది పడుతున్నారు. కొత్త ఇంటి పన్నులు ఇస్తున్నారు కానీ ఒకరి దగ్గర నుండి ఇల్లు మరొకరు కొనుగోలు చేసినప్పుడు పాత యజమాని పేరు మీద ఇంటి పన్ను ఉంటున్నది. కొనుగోలు చేసిన వారి పేరు మీదకు ఇంటి పన్ను మారటం లేదు. ఇలాంటి వాళ్ళు షుమారు 70 శాతం మంది ఉన్నారు. వీరు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఎవరైతే ఇల్లు కొనుగోలు చేసినారో వారి పేరు మీద ఇంటి పన్ను మార్చాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

26/26- 17వ డివిజన్‌లో ఉన్నటువంటి వి.యం.సి. గెస్ట్ హౌస్ పాడుపడిన బిల్డింగ్‌లాగా తయారైనది. రాజధాని అయిన తరుణంలో వెంటనే ఈ గెస్ట్ హౌస్ పూర్తిగా తొలగించి నూతనంగా కాంప్లెక్సు నిర్మాణం చేయవలెనని ఒక ఫ్లోర్ మొత్తం కార్పొరేటర్స్‌కి అవసరార్థము కాంప్లెక్స్ నిర్మించవలసినదిగా, అంత వ్యాల్యూ ఉన్నటువంటి స్థలంని నిరుపయోగంగా ఉంచటం వలన మన కార్పొరేషన్‌కి నష్టం కలుగుతుంది. కాబట్టి దీనిమీద ప్రత్యేక దృష్టిపెట్టి నూతన నిర్మాణం చేపట్టవలసినదిగా స్థానిక కార్పొరేటర్‌గా ప్రతిపాదించుచున్నాను.

27/27- 17వ డివిజన్‌లో పార్కు పరిస్థితి చాలా దారుణంగా వున్నది. పార్కు అంటే ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేదిగా వుండాలి. పార్కు అత్యంత దారుణంగా, అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా తయారైంది. గతంలో నేను చాలాసార్లు ప్రతిపాదనను పార్కు గురించి పెట్టాను. ఈ పార్కుని వెంటనే డెవలప్ చెయ్యమని తీర్మానం ఇచ్చినారు. కాని ఇంత వరకు Walking Track వెయ్యటం కాని, మొక్కలు నాటటం కాని, ఆట వస్తువులు ఏర్పాటు చేయటం కాని, బెంచీలు ఏర్పాటు చెయ్యటం కాని ఇంత వరకూ చెయ్యలేదు. Happy Street గా తీర్చిదిద్దుతామని కమీషనర్ గారు అన్నారు. ఇప్పటికైనా పార్కులో Walking Track ఏర్పాటుచేసి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా ఏర్పాటు చెయ్యమని స్థానిక కార్పొరేటర్‌గా ప్రతిపాదన చేస్తున్నాను.

**శ్రీమతి బుగతా ఉమామహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

28/28- 56వ డివిజన్‌లో గల జంధ్యాల దక్షిణా మూర్తి హై స్కూల్‌నకు కాంపౌండ్ వాల్ ఎత్తు 4 అడుగులు మాత్రమే వుండటం వలన పిల్లలు అందరూ అటు ఇటు తిరుగుతూ క్లాసులకు ఇబ్బంది కలుగజేయుచున్నారు మరియు బయట నుండి ఆకతాయిలు కూడా ప్రవేశించి అల్లరి చేస్తున్నారు. కావున, ఆ కాంపౌండ్ వాల్ హైట్ 4 అడుగులు ఎత్తు పెంచి కట్టించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

29/29- 56వ డివిజన్‌లోని వాంబే కాలనీలో ఎలాట్ చేసిన అన్ని ఇళ్ళకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించవలసినదిగా కార్పొరేషన్ వారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

30/30- 29వ డివిజన్ నందు గల కొండ ప్రాంతములో కొండపైకి మెట్లు మరియు సైడు డ్రైన్స్ నిర్మించి షుమారుగా 25 సం.ములు అయినది. అవి ఎలుకలు త్రవ్వడం వలన పాడైనవి. కావున, మెట్లు డ్రైన్స్ రిపేర్లుచేసి, కొన్ని చోట్ల మెట్లు ఏర్పాటు చేయవలసి ఉన్నందున పరిశీలించి మెట్లు, డ్రైన్స్, సైడ్ వాల్స్ నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

31/31- 29వ డివిజన్ నందు ఆర్.సి.యం. చర్చి వద్ద నుండి ఊర్మిళా నగర్ చివరి వరకు గల రోడ్డును విస్తరించి 80 అడుగుల రోడ్డుగాచేసి డివైడర్లు మరియు లైట్లు ఏర్పాటుచేసి కుడి ప్రక్కన అవుట్ ఫాల్ డ్రైన్స్ వున్నందున ఎడమ వైపున డ్రైనేజిని నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

32/32- స్థానిక 24వ డివిజన్ నందు గల స్వర్గపురికి స్టాఫ్ ఇది వరకు 5 గురు ఉండేవారు. వారిలో వీరాస్వామి అను వ్యక్తి మరణించినాడు. ఇప్పుడు ఇద్దరు మాత్రమే పనిచేయడం జరుగుతుంది. కాబట్టి స్టాఫ్ చాలడం లేదు. డ్వాక్రా లేదా సి.యం.ఇ.వై., వర్కర్ నుండి అయినా ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

33/33- స్థానిక 24వ డివిజన్ నందు స్వర్గపురి నందు ఎలక్ట్రికల్ చిమ్నీ వలన స్థానిక ప్రజలు అనారోగ్యమునకు గురియగుచున్నారు. ఆ యొక్క పొగ వలన స్థానికులకు ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. ఇప్పటి వరకు చాలాసార్లు కౌన్సిల్‌లో పెట్టడం జరిగినది. కానీ ఇంత వరకు ఈ సమస్యపైన చర్యలు తీసుకొనలేదు. కాబట్టి స్థానికులను ఆదుకొనుటకుగాను త్వరగా ఎలక్ట్రికల్ చిమ్నీని రిపేరు చేయవలసినదిగా ప్రతిపాదించుచుచున్నాను.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

34/34- 47వ డివిజను G.S.Raju రోడ్డు నందు వాటరు ట్యాంకు ప్రక్కన ఖాళీగా ఉన్న స్థలం నందు ప్రజల సౌకర్యార్థం అక్కడ పూల మార్కెట్ పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

35/35- దమ్మాలపాటి రామారావు మార్కెట్‌ను కూరగాయల మార్కెట్ కోసం నిర్మాణం చేశారు. కానీ ఆ ప్రదేశంలో కూరగాయల మార్కెట్ కాకుండా బీరువాల తయారీ, సంచుల తయారీ మరియు పూర్తి స్థాయిలో ఆక్రమణలు జరుగుతున్నాయి. అందువలన వాటిని అక్కడ నుండి తరలించి అక్కడ కూరగాయల మార్కెట్ పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

36/36- సత్యనారాయణపురం నందు గల AKTP స్కూలు నందు 16 కొత్త క్లాసు రూములు నిర్మించడం జరిగినది. కానీ యిప్పటి వరకు వాడుకలోనికి రాలేదు. మరియు AKTP స్కూలు గ్రౌండు అంతా కూడా ఎగుడు దిగుడుగా ఉండటం వలన పిల్లలు సరిగా ఆడుకోలేకపోతున్నారు. కావున క్లాసు రూమ్స్‌నీ, గ్రౌండునీ వాడుకలోనికి తీసుకురాగలరని ప్రతిపాదించడమైనది.

37/37- సత్యనారాయణపురంలోని AKTP స్కూలులోని డయాస్ పైన ఉన్న రేకులు పూర్తి శిధిలావస్థలో ఉన్నవి. క్రొత్త రేకులను (ప్రమాదం జరుగకముందే) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

38/38- సత్యనారాయణపురంలోని AKTP స్కూలులోని టాయిలెట్సు ప్రక్కన సగం నిర్మాణం చేసి వదిలేసినారు. దానిని పూర్తిగా నిర్మాణం చేసి దానిలో NTR సుజల పథకంలో వాటరు ప్లాంటు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

39/39- పేపర్లు వృధా కాకుండా ప్రపంచం అంతా స్మార్ట్ విధానం వైపు పరుగులు పెడుతున్న సమయంలో కార్పొరేషను కౌన్సిల్ కూడా ఆధునిక విధానాన్ని అవలంబించాలని కార్పొరేటర్లకు కూడా **"I pads"** ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

40/40- కార్పొరేటర్ల గౌరవ వేతనాలను కనీస ఖర్చు నిమిత్తము ఇప్పుడు ఇస్తున్న రూ.4,000/-ల నుంచి రూ.10,000/-లకు పెంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ సిద్దెం నాగేంద్రరెడ్డి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-**

41/41- ఏదైనా కారణం చేత అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఖాళీలు ఏర్పడితే 6 నెలల కాలం ముగిసేలోపు ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించే అధికారం కేంద్ర ఎన్నికల సంఘమునకు కలదు. కానీ స్థానిక సంస్థలైన నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయితీలలో ఏవైనా కారణాల చేత డివిజన్, వార్డులకు ఖాళీలు ఏర్పడితే 6 నెలలలోపు ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ఎన్నికల సంఘమునకు లేదు. రాష్ట్రంలోని ఏదైనా నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయితీలకు జరిగినప్పుడు మాత్రమే ఖాళీలైన స్థానిక సంస్థల డివిజన్లు, వార్డులకు అప్పుడు మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ విధానం వలన ఖాళీ అయిన స్థానాలలోని ప్రజలు పలు యిబ్బందులు పడుచున్నారు. వారి సమస్యలను ఎవరికి చెప్పి పరిష్కరించుకోవాలో తెలియక యిబ్బందులు పడుచున్నారు. ఆ విధంగా కాక, అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఖాళీ అయిన 6 నెలల లోపే ఏ విధంగా ఎన్నికలు నిర్వహిస్తారో అదే రీతిలో ఖాళీ అయిన స్థానిక సంస్థలు, డివిజన్లు, వార్డులకు 6 నెలలలోపే ఎన్నికలు నిర్వహించేలాగ చట్ట సవరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరుతూ తీర్మానించుటకు ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

42/42- 59వ డివిజన్‌లో గల కండ్రిక కాలనీలో కండ్రిక సెంటర్ నందు బస్సు షెల్టర్ పూర్తిగా పాడైపోయినది. దాని వలన ప్రజలు కూర్చోడానికి, వర్షానికి తలదాచుకోవడానికి అందరికీ యిబ్బందిగా వుంటున్నది. కావున, ప్రజల అవసరాలదృష్ట్యా మేమే స్వయంగా కంట్రిబ్యూషన్ వేసుకొని బస్ షెల్టర్‌ను కట్టించుటకుగాను పర్మిషన్ ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

43/43- 49వ డివిజన్ పాత రాజ రాజేశ్వరీపేటలో ఉర్దూ స్కూలు నందు నగరపాలక సంస్థకు చెందిన జిమ్‌కు సరియైన వసతులు లేక అక్కడకు వస్తున్న యువకులు తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. ఆ జిమ్ పరిశీలించగా, జిమ్ ఫ్లోరింగ్‌తోపాటు చుట్టు ప్రక్కల గోడలకు కూడా చాలా చోట్ల పగుళ్లున్నాయి. జిమ్‌కు సంబంధించిన వస్తువులు బాగా పాడైపోయినవి. ఇది ఇలాగే కొనసాగితే జిమ్ పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వస్తున్నది. పేద ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో చాలా మందికి ఈ జిమ్ చాలా ఉపయోగకరం. కాబట్టి జిమ్‌లోకి కొత్త పరికరాలు అనగా Jagar, cycle, Dumbles, Mirrors ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఈ జిమ్‌నకు బాత్ రూమ్ వున్నది. దీనికి అండర్ గ్రౌండు డ్రైనేజి కనెక్షన్ కలుపవలసినదిగాను మరియు ఒక మున్సిపల్ ట్యాప్ కూడా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

44/44- 49వ డివిజన్ పాత రాజ రాజేశ్వరీపేటలో ఎర్రకట్ట నుండి క్రొత్త రాజ రాజేశ్వరీపేటకు వెళ్ళే ప్రధాన రహదారిని 40 అడుగుల రోడ్డుగా విస్తరించేందుకు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. పాత రాజ రాజేశ్వరీపేట పూర్తిగా ఆక్రమణలకు గురికావడంతో భారీ వాహనాలు వచ్చే పరిస్థితి లేదు. రోడ్లమీదే గుడిసెలకు రేకులు ఎదురుగా వేసి

ఆక్రమించారు. కొన్ని చోట్ల రోడ్లు చాలా చిన్నవిచేసి, రోడ్డుమీదకి వచ్చి కట్టేశారు. కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని రోడ్ల ఆధునీకరణలో భాగంగా అధికారులు పలు రోడ్లను పరిశీలించారు. కానీ పని మొదలుపెట్టలేదు. క్రొత్త రాజ రాజేశ్వరీపేట గేటుదాకా వచ్చి ఆపివేసినారు. ఈ కొత్త తారు రోడ్డునకు క్రొత్త రాజ రాజేశ్వరీపేట నుండి పాత రాజ రాజేశ్వరీపేట ఎర్రకట్ట వరకు రూ.3 కోట్లు శాంక్షన్ అయినవి. అధికారులు వెంటనే స్పందించి, రోడ్డును వెడల్పుచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

45/45- 49వ డివిజన్ పాత రాజ రాజేశ్వరీపేటలో మహంకాళికమ్మ గుడి వెనుక భాగములో మురికి నీరు పారే కాల్వల్లో చెత్తా చెదారం పేరుకుపోయి ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా సైడ్ డ్రైన్స్ సరిగాలేవు (అవుట్ ఫాల్ డ్రైన్‌ను కట్టవలసినదిగా), జె.పి. అపార్టుమెంట్ వెనుక భాగము నుంచి పాత మసీదు వరకు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మిస్తే అక్కడ కొత్త రాజ రాజేశ్వరీపేట గేటు దగ్గర రెండు బాక్స్ కల్వర్ట్సులో నుండి బుడమేరుకు మురికినీరు అంతా చేరుతుంది. డ్రైనేజి వ్యవస్థ చాలా అధ్వాన్నంగా వున్నది. ఇళ్ళ ఎదుట సైడ్ డ్రైన్స్ అన్నీ పగిలిపోయినవి. చిన్నపాటి వర్షానికి కాలువలన్నీ నిండిపోతాయి. దీంతో మురుగు పోయే దారి లేక అక్కడ నిలిచిపోతున్నది. భరించలేని దుర్వాసనతోపాటు దోమల ఉధృతి పెరుగుతోంది. అధికారులు వెంటనే స్పందించి, పాత రాజ రాజేశ్వరీపేట నుండి క్రొత్త రాజ రాజేశ్వరీపేట వరకు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదన.

46/46- 49వ డివిజన్ కంసాలిపేటలో మెట్ల దగ్గర సైడ్ డ్రైన్స్ బాగా పగిలిపోయినవి. కల్వర్టుల ఎత్తు పెంచి క్రొత్త కల్వర్టులు కట్టాలి. అనేక చోట్ల కచ్చా డ్రైన్స్ లేవు. దీనిలో మురుగు నీరు పోయే దారిలేక అక్కడ నిలిచిపోతున్నది. భరించలేని దుర్వాసనతోపాటు దోమల ఉధృతి పెరుగుతోంది. కంసాలిపేటలో చాలా చోట్ల సైడ్ డ్రైన్స్ యిరు వైపులా భయంకరంగా పగిలిపోయినవి మరియు పాత రాజ రాజేశ్వరీపేటలో కూడా straight road dumper bin దగ్గర కూడా right-side side-drains పగిలిపోయినవి. చిన్న పిల్లలు మరియు వృద్దులు చాలాసార్లు చీకటిలో కాల్వ కనపడక సైడ్ డ్రైన్స్‌లో పడిపోయినారు. వెంటనే అధికారులు స్పందించి, కంసాలిపేట మరియు పాత రాజ రాజేశ్వరీపేటలలో సైడ్ డ్రైన్స్ మరియు కల్వర్టులు కొత్తవి నిర్మించవలసినదిగా ప్రతిపాదన.

47/47- కొత్త రాజ రాజేశ్వరీపేటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వున్నది. ఈ గుడి దగ్గర చాలా మంది నివాసముంటున్నారు. కానీ కనీస వసతులు కూడా లేవు. ఈ ప్రాంత ప్రజలు సి.సి. రోడ్లు, స్ట్రీట్ లైట్స్ లేక ఇబ్బందులుపడుచున్నారు. వర్షా కాలములో వీధులు నీటితో నిండిపోయి మరియు లైట్స్ లేక చీకటిలో యిబ్బందులకు గురియగుచున్నారు.

కావున, నూతనంగా ఈ ప్రాంతానికి కరెంటు లైన్ వేసి, సి.సి. రోడ్లు, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

48/48- 49వ డివిజన్ పాత రాజ రాజేశ్వరీపేటలో కార్పోరేషన్ స్కూల్ దగ్గర కాంపౌండ్ వాల్ లేక స్కూల్లో పిల్లలు చదువుకోవాలన్నా బయట పిల్లలు వచ్చి ఆటంకం కలుగచేస్తున్నారు. బయటవాళ్ళు వచ్చి మంచాలువేసుకొని నిద్రిస్తున్నారు. కావున, చుట్టూ Iron Grills ఏర్పాటుచేసి, 3 గేట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన మరియు స్కూలులోనే కమ్యూనిటీ హాలు కలదు, కానీ వాటర్ ఫెసిలిటీ లేదు. కావున, Sintex Tank (చిన్నది) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీ ఆత్కూరి రవికుమార్, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

49/49- 45వ డివిజను మధురానగర్‌లో పప్పుల మిల్లు దగ్గర BRTS రోడ్డు నుండి మధురానగర్ వైపునకు నూతనముగా నిర్మించిన బ్రిడ్జికి ట్రాఫిక్‌కు అంతరాయముగా ఉన్న పప్పుల మిల్లు గోడను ఆనుకొని షుమారుగా 20 సం.ల నుండి ఉన్నటువంటి ఇళ్లను తొలగించి వారికి JNNURM పథకం క్రింద ఇళ్లు మంజూరు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

50/50- విజయవాడ నగరములో గల చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం అంతర్జాతీయ స్టేడియంగా అభివృద్ధి పరచి, క్రీడలు నిర్వహించవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. అయితే సదరు స్టేడియం నేషనల్ డిజాస్టర్ రిస్క్యూ ఫోర్సు (NDRF) వారికి ఆవాసయోగ్యముగా ఉన్నది. తక్షణమే వారిని ఖాళీ చేయించి స్టేడియంను అభివృద్ధిపర్చవలసినదిగాను త్వరలో జరగబోయే ఆసియా గేమ్స్‌ను కూడా ఇక్కడ నిర్వహించే విధముగా 2016-17 సంవత్సరము బడ్జెట్ నందు కేటాయింపులు ఉన్నందున తక్షణమే ఈ స్టేడియమ్‌ను రాబోయే పుష్కరముల సమయమునకు అభివృద్ధిపరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

51/51- విజయవాడ నగరములో గల చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం నేడు క్రీడలకు ఏ మాత్రము ఉపయోగపడకపోగా ఇతర సంస్థల వారు ఉండుటకు ఆవాసముగా మారినది. దీనివలన ఆ స్టేడియమ్‌నకు సహకరించిన దాతల మనోభావములు దెబ్బతినుచున్నవి. భవిష్యత్తులో స్టేడియంల అభివృద్ధికి గానీ, ఇతరత్రా విషయములకు గానీ దాతలు ఎవరూ ముందుకు వచ్చే విధానము కనబడుట లేదు. కనుక ఈ ఇండోర్ స్టేడియంలో ఉన్న నేషనల్ డిజాస్టర్ రెస్క్యూ ఫోర్సు (NDRF) వారిని తక్షణమే తొలగించి వారి వద్ద నుండి రావలసిన బకాయిలను వసూలు చేయుటకు ప్రతిపాదించడమైనది.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

52/52- విజయవాడ నగరములో అన్ని శాఖలలోను ముఖ్యముగా టౌను ప్లానింగులో జరుగు అక్రమ నిర్మాణాలను గుర్తించి, అపరాధ రుసుము వసూలు చేయుటకు గత 20 సంవత్సరముల నుండి ఒక జడ్జి ఉండేవారు. ప్రస్తుతము సదరు జడ్జి గారిని నియమించినట్లయితే వారు ప్రతి నెల ఏ ఏ డివిజనులలో ఏ ఏ శాఖల ద్వారా ఎవరెవరికి ఎంత అపరాధ రుసుములు విధించి వసూలు చేసినారో సదరు పూర్తి సమాచారమును ప్రతి నెల క్రమము తప్పకుండా గౌరవ సభ్యులకు అందరికీ అందచేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

53/53- విజయవాడ నగర పరిధిలో లే అవుట్లు లేకుండా పూర్తి బిల్టప్ ఏరియాలు చాలా ఉన్నవి. అటువంటి ప్రాంతాలలో క్రొత్తగా ఇళ్లు నిర్మించుకొనే వారు పేద, మధ్యతరగతి ప్రజానీకము నగరపాలక సంస్థ భవన నిర్మాణ ప్లాను కొరకు దాఖలు చేయగా వారికి లే అవుటు లేదని, బిల్టప్ ఏరియా క్రింద మార్కెట్టు విలువ మీద 14 శాతము రుసుము వసూలు చేయుచున్నారు. ఇది ప్రజలకు భారము. కావున రోడ్లు, ఇతరత్రా సౌకర్యములు కలిగిన ప్రాంతాలలో 14 శాతము రుసుమును మినహాయించవలసినదిగా తీర్మానించుటకు ప్రతిపాదించడమైనది.

54/54- విజయవాడ నగరపాలక సంస్థకు నూతన భవన సముదాయము నిర్మించుటకుగాను ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చియున్నవి. సదరు భవన నిర్మాణము చేపట్టు సమయములో బిల్డింగు మెటీరియల్స్, ఇతరత్రా నిర్మాణ సామాగ్రి వలన, వాహనములు నిలుపుటకు (పార్కింగు) గాను పలు యిబ్బందులు ఏర్పడును. కావున రాబోయే కాలములో పార్కింగు నిమిత్తము సరిపడ స్థలము రాజీవ్ గాంధీ పార్కు నుండి తీసుకొనుటకు ప్రతిపాదించడమైనది.

55/55- 26వ డివిజనులో ఉన్న హిందూ స్మశాన వాటిక షుమారు 10 డివిజనుల ప్రజలకు ఉపయోగపడేది. గతములో యిక్కడ సమాధులు నిర్మించడము వలన ప్రస్తుతము శవములను పూడ్చుటకు కొంచెము కూడా స్థలము లేదు. ఆ విధముగా గాక, కాల్చుటకు సరి అయిన సౌకర్యములు లేవు. యిటీవల నగరపాలక సంస్థ అధికారులు అభివృద్ధి పేరుతో మట్టిని తోలటము వలన సమాధులు పూడిపోయి కొంతమంది ప్రజల మనోభావములు దెబ్బతిన్నవి. కావున సదరు హిందూ స్మశాన వాటికను శవములను కాల్చే విధముగా షెడ్డు నిర్మాణముతో పాటు అవసరమైన చర్యలు చేపట్టవలసినదిగాను, యిందులకుగాను 2016-2017 సంవత్సరమునకు రూ.30 లక్షలు కేటాయించినందున తక్షణమే స్మశాన వాటికను అభివృద్ధి చేయుటకు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు:-**

56/56- విజయవాడ నగరపాలక సంస్థ సర్వేల పేరుతో మరియు వివిధ రకముల సేవలతో అన్ని విభాగముల ఉద్యోగులను తరలించడము వలన పరిపాలన కుంటుపడి అస్తవ్యస్తముగా తయారయినది. దీనివలన ప్రజలు చాలా యిబ్బందులు పడుచున్నారు. సర్వేల పేరుతో, వివిధ రకముల సేవల నిమిత్తము ఆయా విభాగముల ఉద్యోగులు వారు స్వతహాగా చేయవలసిన విధులను విస్మరించి, కాలము వెళ్లబుచ్చుచున్నారు. ఈ విధానము సరి అయినది కాదు. సర్వేలు కానీ, యితరత్రా సేవలకు గానీ, అధికముగా ఉన్న సిబ్బందిని వినియోగించుకొని మిగతా విభాగముల ఉద్యోగులను వారి వారి విభాగములో పనిచేసే విధముగా చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

57/57- విజయవాడ నగరములో ఆస్తి పన్ను చెల్లించుచూ పాత భవనములు కలవారు తమ యొక్క పాత భవనములు తొలగించుకొని, మంచి ముహూర్తము చూసుకొని నూతన భవన నిర్మాణము చేసుకొనేలోపు సదరు పాత భవనమును కూలగొట్టిన స్థలమును వెంటనే ఖాళీ స్థలముగా గుర్తించి ఖాళీ స్థల పన్నును వేయుచున్నారు. సదరు స్థలమును ఖాళీ స్థలముగా గుర్తించి పన్ను విధించుట దారుణము. ఆస్తిపన్ను కలిగియుండి కొంత కాలవ్యవధిలో సదరు స్థలమును పాత భవనము క్రిందనే పరిగణించి, ఖాళీ స్థల పన్నును వేయకుండా చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

58/58- గతములో విజయవాడ నగరములో జి+2 నిర్మాణములకు అనుమతి లేదు. కానీ ఏదో ఒక రకముగా జి+2 నిర్మాణములు విచ్చలవిడిగా జరుగుచున్నవి. ఈ యిబ్బందులు తొలగించుటకు జి+2 నిర్మాణములకు అనుమతులు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ కౌన్సిలు తీర్మానము చేయడము కూడా జరిగినది. కానీ ప్రభుత్వ అనుమతులు యిప్పటి వరకు రాలేదు. కానీ అధికారులు మాత్రము ప్రస్తుతము నిర్మించుకోబోయే 2వ అంతస్తు భవనములకు మార్కెట్టు విలువ మీద 10 శాతము అపరాధ రుసుమును చెల్లించవలసినదిగా మౌఖికముగా ఆదేశములు యిచ్చినారు. దీనివలన పేద, మధ్య తరగతి ప్రజానీకము పెద్ద ఎత్తున యిబ్బందులు పడుచున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చే లోపు పాత పద్ధతినే నగదు కట్టించుకొని వెసులుబాటు కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,

నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

59/59- 34వ డివిజన్‌లో ఉన్న పడాల వారి వీధిలో మెట్లు మరియు సైడు కాలువలు బాగా దెబ్బ తిన్నవి. పడాల వారి వీధికి అనుసంధానంగా వున్న అడ్డ సందు పై భాగాన వున్న 1వ లైను 2వ లైనులలో ఉన్న మెట్లు మరియు సైడు కాలువలు పూర్తిగా దెబ్బతిన్నవి. కాలువలలో కూడా మురుగునీరు మెట్ల మార్గము పైకి వచ్చి క్రిందకు ప్రవహిస్తున్నది. దీని ద్వారా ప్రజలు పై మార్గాల గుండా నడవాలంటే జారి పడుతున్నారు. కనుక పై సందులలోను మెట్లు, డ్రయిన్‌లు బాగు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

60/60- 34వ డివిజన్‌లోని శ్రీనివాసమహల్ వద్ద ఉన్న పంప్ హౌస్ (BOOSTER) నందు అపరిశుభ్రముగా వుండి ఫ్లోరింగ్ పాడైనది. దానికి వున్న తలుపులు కూడా పాడైపోయినవి. కావున ఫ్లోరింగువేసి తలుపులు రిపేరుచేసి రంగులు వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

61/61- 34వ డివిజన్‌లో నున్న పోతిన ఆదియ్య వీధి, అడ్డరోడ్డు పై భాగములో నున్న 1వ లైను, 2వ లైను, 3వ లైను, 4వ లైను సైడు కాలువలు పూర్తిగా దెబ్బతిన్నవి. మెట్ల మార్గము కూడా ప్యాచ్ వర్కు చేయవలయును. సైడు కాలువలు డ్రయినులు ఏర్పాటు చేయవలయును. కొంత మేరకు సిమెంటు రోడ్డు నిర్మాణము చేయవలయును.

62/62- 34వ డివిజన్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్ కొండ ప్రాంతములో ఉన్నందువలన గర్భిణీ స్త్రీలు నెలవారీగా చేయించుకునే ఆరోగ్య పరీక్షలకు షుమారు 100 మెట్లు ఎక్కి పరీక్ష చేయించుకోవాలంటే అనేక యిబ్బందులు పడుతున్నారు. కాగా ఈ హెల్త్ సెంటర్‌కు కనీసం టూ వీలర్ కూడా వెళ్లలేని పరిస్థితి వున్నందున రోగులు అనేక యిబ్బందులు పడుతున్నారు. కావున నగరపాలక సంస్థకు చెందిన శ్రీ తేలప్రోలు రాజా హైస్కూల్ లోని కొంత భాగాన్ని అనగా షుమారు 200 చదరపు గజాలను హెల్త్ సెంటర్ కోసం కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

63/63- 34వ డివిజన్‌లో ఉన్న ఆంజనేయవాగు పై భాగములో ఉన్న కచేరి బండ సందు మరియు వడ్డెర కళ్యాణ మండపము ఎదురు సందు సైడు కాలువలు దెబ్బతిన్నవి. మెట్ల భాగము కూడా బాగా పాడైపోయి ప్రజలు నడవటానికి తీవ్ర యిబ్బందులు పడుతున్నారు. కనుక సైడు కాలువలు మరియు మెట్లు బాగు చేయవలసినదిగా కోరుచున్నాను. ఈ సందులలో కొంత మేరకు సిమెంటు రోడ్డు నిర్మాణము కూడా చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

64/64- 34వ డివిజన్‌లోని శివకోటి నరసింహాచారి రిజర్వాయర్ ప్రాంగణంలో ఫ్లోరింగు లేకపోవుట వలన పిచ్చి మొక్కలు బాగా పెరిగి అపరిశుభ్రముగా వున్నది. అక్కడ ఫ్లోరింగుచేసి మోటర్ రూమును కూడా రిపేరు చేయవలయును. రిజర్వాయర్‌కు కూడా నాచు

పట్టి అపరిశుభ్రముగా వున్నది. కావున దానికి కూడా రంగులు వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి నాగోతి నాగమణి, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

65/65- 31వ డివిజన్‌లో మూడు వీధులలో బోరింగు పంపులు లేక నీళ్లు రాని సమయములలో ప్రజలు చాలా అవస్థలు పడుచున్నారు.

(1) చిట్టినగర్ అమ్మవారి గుడి ఎదురు సందులో ఒక బోరు.
(2) K.L.రావు నగర్ పట్నాయక్ టవర్స్ ప్రాంతంలో ఒక బోరు.
(3) K.L.రావు నగర్ పెద్ద చర్చి సమీపంలో ఒక బోరు.

కావున, తమరు పై విషయములన్నీ పరిశీలించి పైన తెలిపిన ప్రాంతములలో 3 బోరింగు పంపులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

66/66- 31వ డివిజన్ కె.టి.రోడ్డులో చిట్టి గారి పార్కులో పిల్లల ఆట పరికరములు పూర్తిగా పాడైపోయినవి. పార్కునకు మెయిన్‌గేటు లేక రాత్రిపూట పార్కులో అసాంఘిక కార్యక్రమములు జరుగుచున్నవి. పార్కునకు లైట్లు లేక రాత్రి పూట పార్కునకు ఎవరూ రావట్లేదు. 31వ డివిజన్‌లో ఉన్నది ఒకే పార్కు గనుక తమరు పై విషయములన్నీ పరిశీలించి చిట్టి గారి పార్కునకు వాచ్‌మెన్‌ను ఏర్పాటుచేసి అభివృద్ధిపరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

67/67- 36వ డివిజన్ పరిధిలోని కొప్పులవారి వీధి పెద్ద సత్తార్ వీధి, ఏనుగుల వారి వీధి, ఇస్రాయిల్ వీధి తదితర ప్రాంతాల్లో ప్రధాన రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. కావున ఆయా ప్రాంతాలలో ప్యాచ్ వర్క్‌లు చేయించవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీ ఎమ్‌డి. నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

68/68- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని మునిసిపల్ పాఠశాలలు దత్తత తీసుకొను దాతలకు ఎటువంటి నియమ నిబంధనలు సూచించే పత్రమును ఇవ్వనందున కొంత మంది ఒక వాటర్ ట్యాంకు బహుమతిగా ఇచ్చి వారి పేరును గోడల మీద శిలాఫలకములు ఏర్పాటు చేసుకొనుట జరుగుచున్నది. యిటువంటి అంశములు చాలా కలవు. కనీసం స్థానిక కార్పోరేటర్లకు కూడా సమాచారము యివ్వడము లేదు. దీన్పై ఆ స్కూలు ప్రధానోపాధ్యాయులు యిందుకు బాధ్యత వహించవలసి ఉన్నది.

యిక్పై ఈ విధముగా కాకుండా యిందుతో జతపరచిన జాబితాలోని నియమ నిబంధనల ప్రకారం ఈ విధానములను పాటించిన వారికే స్కూళ్లను దత్తత యివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది (నియమ నిబంధనలు జత చేయడమైనది).

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:-**

69/69- 53వ డివిజను దేవీనగర్ 8వ రోడ్డు నందు గత 25 సం.లుగా 28 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. ప్రస్తుతము ఆ రోడ్డు వైడనింగు చేయుచున్నారు. ఒక్కొక్కరికీ 12 గజముల నుండి 18 గజముల వరకు రోడ్డు వైడనింగులో పోవుచున్నది. వారు ఇంటి ప్లానుకు దరఖాస్తు చేసేటప్పుడు 14% ఓపెన్ స్పేస్ ఛార్జీలు మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరుచున్నారు. ఈ అవకాశం యివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

70/70- 53వ డివిజనులో మంచినీటి సమస్య ఎక్కువగా వున్నది. డివిజను చాలా పెద్ద డివిజను, సింగ్‌నగర్‌లో 30 బ్లాకులు, రామకృష్ణాపురం, దేవీనగర్, బుడమేరు మధ్యకట్ట, విజయదుర్గానగర్, కె.ఎల్.రావు కాలనీ, గద్దె వెంకట్రామయ్య నగర్, దావు బుచ్చయ్య కాలనీలలో దాదాపు 50 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. వీరందరికీ మంచినీరు అందించాలంటే ఒక మంచినీటి రిజర్వాయరు నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పైడి తులసి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

71/71- 58వ డివిజన్‌లో పాత రాజీవ్ నగర్ నందు కార్పోరేషన్ స్థలం వుంది. అందులో షాపులు కట్టిస్తే కార్పోరేషన్‌కు ఆదాయం వస్తుంది. కావున, ఆ స్థలంలో కాంప్లెక్స్ కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

72/72- 58వ డివిజన్‌లో సుందరయ్య నగర్ మసీదు సెంటర్‌లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

73/73- 58వ డివిజన్‌లో రాధానగర్ కమ్యూనిటీ హాలుకు చుట్టూ ప్రహరీ గోడ కట్టవలసినదిగా కోరుచున్నాను. గేటు కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

74/74- 58వ డివిజన్‌లో ఉడా కాలనీలో వాటర్ ట్యాంకు కట్టినారు. దానికి కాంపౌండ్ వాల్ లేదు. దాని చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి గేటు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

75/75- 58వ డివిజన్‌లో పాత రాజీవ్ నగర్, కొత్త రాజీవ్ నగర్‌లుగా వున్నాయి. ఆ ఏరియాలకు వచ్చే ప్రజలు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. కాబట్టి పాత రాజీవ్ నగర్‌కి, కొత్త రాజీవ్ నగర్‌కి 6 నేమ్ బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ కావటి దామోదరరావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

76/76- 15వ డివిజన్ నందు శానిటేషన్ చాలా అధ్వాన్నముగా వున్నది. సిబ్బంది స్థానికులు కావటం వలన పని సరిగా అవ్వడం లేదు. కావున, 15వ డివిజన్‌లో పనిచేయుచున్న శానిటేషన్ సిబ్బందిని వేరే ప్రదేశములో కేటాయించి వేరే సిబ్బందిని ఇక్కడ కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

77/77- 15వ డివిజన్ నందు గల కమ్యూనిటీ హాల్ వెనుక భాగములో కొంత ఖాళీ ప్రదేశము కలదు. కమ్యూనిటీ హాలుకు యిది వరకు ప్రహరీ గోడ వుండేది. అది శిథిలావస్థకు చేరడం వలన రాత్రి కాల సమయములో అసాంఘిక కార్యక్రమాలకు తావు యిచ్చే విధంగా వున్నది. కాబట్టి, ప్రహరీ గోడలు నిర్మించి గ్రీనరీని మరియు గేటు కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

78/78- విజయవాడ నగరంలో స్వరాజ్య మైదానం నగరములో మద్య ప్రాంతములో వున్నది. ఈ మైదానం అనేక ప్రజోపయోగ అవసరాలకి వినియోగపడుచున్నది. అవి పుస్తక ప్రదర్శన శాలగా, ఎగ్జిబిషన్ కార్యకలాపాలు, సామాజిక, ఆధ్యాత్మిక సదస్సులు - సమావేశాల నిర్వహణగా, వివిధ రాజకీయ, సాంస్కృతిక, వాణిజ్య సమావేశాల నిర్వహణగా, వేసవి, సెలవు దినాలలో క్రీడా మైదానం శిక్షణా శాలగాను వివిధ రకాల ప్రజోపయోగ అవసరాలకి ఉపయుక్తంగా ఉన్నవి.

అలాంటి స్వరాజ్య మైదానంను ప్రజోపయోగ కార్యక్రమాల నిర్వహణను నగర ప్రజలకి అతి చేరువగా, వినోద, విజ్ఞాన కేంద్రంగా యదాస్థితిని కొనసాగించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

79/79- విజయవాడ నగరంలో నగరపాలక సంస్థకు సంబంధించిన సులభ టాయిలెట్లు మరియు యూరినల్ సెంటర్లను ఉపయోగించుటకు నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుచున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ భారత్ పథకం ద్వారా నగరంలో వున్న వివిధ టాయిలెట్లను, యూరినల్స్ సెంటర్లు వెంటనే అభివృద్ధిపరచుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

80/80- విజయవాడ నగరంలో ఏలూరు కాలువ, రైవస్ కాలువ, బందరు కాలువ, బుడమేరు కరకట్ట, కృష్ణా నది కరకట్ట ప్రాంతాలలో వివిధ కాలనీలలో కాలువ ప్రక్క నివసిస్తున్న ప్రజల్ని తొలగిస్తారని నగర ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురిఅవుచున్నారు. ప్రత్యామ్నాయ నివాస గృహాలు కేటాయించకుండానే తొలగింపు చర్యలు నగరంలో కొనసాగించడం అన్యాయం.

కావున, నగరంలో వివిధ కాలువగట్లు, కరకట్ట ప్రజల నివాస గృహాలు తొలగించకుండా ఆ ప్రాంతాలు అభివృద్ధిపరచాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

81/81- 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు ఏరియా, డోర్ నెం.6-13-58 నుండి డోర్ నెం.6-13-113 వరకు ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ పాడైవున్నది. దీని వలన మురుగు నీరు సక్రమంగా వెళ్ళుట లేదు. కావున, వెంటనే పై తెల్పిన అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

82/82- 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు వాటర్ ట్యాంకు ఏరియా చిల్లా పరశురామయ్య వీధి, డోర్ నెం.6-13/2-83 నుండి 6-13/2-88 వరకు వున్న అడ్డ రోడ్డు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

83/83- 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు నీలం అచ్చాయమ్మ వీధిలో డోర్ నెం.6-13/3-81 నుండి డోర్ నెం.6-13/3-85 వరకు వున్న డ్రైనేజీ ఏర్పాటు చేస్తూ సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

84/84- 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు జెండా చెట్టు ఏరియా బడుగు శివ యింటి రోడ్డు డోర్ నెం.6-13/3-38 నుండి డోర్ నెం.6-13/3-48 వరకు వున్న వీధిలో డ్రైనేజీ నిర్మాణం చేస్తూ సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

85/85- 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు లంకే సావిత్రమ్మ యింటి నుండి వౌనమాల సుబ్బారావు యింటి వరకు డోర్ నెం.6-13/3-32 నుండి డోర్ నెం.6-13/3-39 వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

86/86- 37వ డివిజన్ మహంతీపురం సాయిబాబా గుడి వీధిలో డోర్ నెం.7-2-46 నుండి డోర్ నెం.7-2-76 వరకు సైడ్ డ్రైన్ పూర్తిగా పాడై మురుగు నీరు సక్రమంగా ప్రవహించుట లేదు. దీనివలన దోమలు ఉత్పత్తి అగుచున్నవి, దుర్వాసన వలన నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున, వెంటనే సాయిబాబా గుడి వీధిలో పై తెల్పిన డోర్ నెంబర్ల మధ్య సైడ్ డ్రైన్ నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి పైడిమాల సుభాషిణి, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

87/87- 41వ డివిజన్ నందు సి.కె. రెడ్డి రోడ్డు ఏలూరు లాకుల దగ్గర చెక్క పెట్టెలు పనిచేసుకొని జీవనం సాగిస్తున్నటువంటి షుమారు 300 కుటుంబాల వారు గత 60 సంవత్సరముల నుండి నివసిస్తున్నారు. వీరికి JnNURM గృహములు కేటాయించి వీరిని తరలించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

88/88- 21వ డివిజన్‌లోని కంట్రోల్ రూమ్ ఫ్లై ఓవర్ ప్రక్కన వున్న గ్రీనరీలో ఆంగ్ల సినిమా (ఇంగ్లీషు) అవతార్ సినిమా ప్రతిమలను తొలగించి వాటి స్థానంలో భారతీయ సంస్కృతికి నిదర్శనంగా ఉండే ప్రతిమలను, జాతీయ పక్షి నెమలి లేదా మన రాజధాని నమూనాను లేదా భారతీయ స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను ప్రతిష్ఠించాలని, తెలుగు తల్లి, భారతమాత వంటి విగ్రహాలు ప్రజలకు ఎంతో ఆహ్లాదకరంగా మరియు మన భారతీయ సంస్కృతికి దర్పణంపట్టే విధంగా ఉంటాయి. ఇటీవల మన విజయవాడ రాజధాని అయిన సందర్భముగా ప్రతి రోజు ఎంతో మంది విజయవాడ వస్తూ వెళ్తుంటారు. అట్టి వారికి మన భారతీయ సంస్కృతికి సంబంధించిన ప్రతిమలు ఉంటే ఎంతో ఆహ్లాదకరంగా మన జాతి ఔన్నత్యానికి నిదర్శనంగా వుంటాయి. కాబట్టి అవతార్ సినిమా ప్రతిమలను వెంటనే తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

89/89- విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో నివాస గృహాలు తొలగించునపుడు ఆయా ప్రజల లబ్దిదారులకి JnNURM గృహాలు కేటాయించుచున్నారు. నివాస గృహాలు కేటాయించబడిన లబ్దిదారులు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన డిపాజిట్ రూ.60,000/-లు ఒకే వాయిదా ద్వారా చెల్లించాలంటే వడ్డీ వ్యాపారులను ఆశ్రయించవలసి వస్తుంది. లేదా గృహానికి సంబంధించిన డాక్యుమెంట్లు తనఖా పెట్టవలసివస్తుంది. దీనివలన నగరపాలక సంస్థ ద్వారా కేటాయించబడిన లబ్దిదారుల స్థానంలో వడ్డీ వ్యాపారులు లేక వేరే వ్యక్తులకి ఆయా గృహాలు చెందుతున్నవి తప్ప, లబ్దిదారునికి న్యాయం జరగడం లేదు.

కావున, JnNURM గృహం కేటాయించబడిన లబ్దిదారుడు చెల్లించవలసిన రూ.60,000/-లు వాయిదాల రూపంలో నగరపాలక సంస్థకు చెల్లించునట్లు అవకాశం కల్పించాలని అప్పుడే లబ్దిదారుడికి గృహం కేటాయింపులో న్యాయం జరుగుతుందని

వాయిదాల పద్ధతికి అవకాశం కల్పించుటకు తగు నిర్ణయం కౌన్సిల్ ద్వారా చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

90/90- విజయవాడ నగరపాలక సంస్థ పారిశుద్ధ్యం, మలేరియా మరియు వాటర్ సప్లయ్, డ్రైనేజీ, పార్కుల విభాగం తదితర వివిధ విభాగాలలో పనిచేస్తున్న డ్వాక్వా, సి.యం.ఇవై., కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులు గత 15 సంవత్సరాల నుండి నగరపాలక సంస్థ ద్వారా నగర ప్రజలకి సేవలు చేస్తున్నారు. ఈ కార్మికులు 80% SC, ST, BC నిరుపేద కుటుంబాలకి చెంది, అల్పాదాయ వర్గంగా జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పర్మినెంటు పోస్టులుగా రెగ్యులరైజ్ చేయబడు అవకాశం కల్పిస్తుందని నగరపాలక సంస్థను నమ్మి, ఆరోగ్య స్థితిని కూడా పరిగణించకుండా సేవలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విభజింపబడిన తరువాత తెలంగాణ రాష్ట్రం పై తెల్పిన విధంగా పనిచేస్తున్న కార్మికులందర్నీ రెగ్యులరైజ్ చేయుటకు ఉత్తర్వులు జారీ చేస్తున్నది.

అలాగే మన విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేస్తున్న డ్వాక్వా, సి.యం.ఇవై., కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు ఆదేశాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

91/91- 59వ డివిజన్‌లోని ప్రజాశక్తి నగర్‌లో మెయిన్ రోడ్డు వేయుటకు గతంలో తారు రోడ్డు వేయుటకు టెండర్లు పిలుచుట జరిగినది. యు.జి.డి. ట్రెంచెస్ పూర్తిచేసి ఒక లేయర్ GSP వేసిన తరువాత ఆ కాంట్రాక్ట్ రద్దు చేసినారు. కావున, వెంటనే ఈ రోడ్డును తారు రోడ్డుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-</u>**

92/92- ఏలూరు కాలువ వద్ద ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి (ఆంధ్రప్రభ ఆఫీసు) B.R.T.S రోడ్డు (పప్పుల మిల్లు దగ్గర) వరకు చెక్క పెట్టెలు రోడ్డు ప్రక్కన తయారు చేయువారు ఉన్నారు. రాజధాని అయిన సందర్భంలో వీరిని అచ్చట నుండి తొలగించి ప్రత్యామ్నాయముగా ఇళ్లు కేటాయించి ట్రాఫిక్ అంతరాయము లేకుండా ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయ స్ఫూర్తికి అనుగుణంగా నగర సుందరీకరణలో భాగంగా వారిని తొలగించి ప్రత్యామ్నాయం కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ చెన్నుపాటి గాంధీ, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

93/93- తూర్పు నియోజకవర్గం రామలింగేశ్వరనగర్‌లోని 10 MGD ప్లాంటు నుండి ఫిల్టర్ వాటర్‌ను గతంలో తూర్పు నియోజకవర్గ ప్రాంతమునకు అందించినారు. గత 2 సం.ల నుండి ఆ ప్లాంటు అనేక కారణాలతో ఫిల్టర్ వాటర్‌ను తూర్పు నియోజకవర్గ ప్రజలకు అందించలేకపోవుచున్నది. తూర్పు నియోజకవర్గ ప్రాంతంలో ఎక్కువ భాగం ఫిల్టర్ వాటర్ లేక యిబ్బంది పడుచున్నారు.

కావున, తక్షణమే తూర్పు నియోజకవర్గ ప్రజలకు ఫిల్టర్ వాటర్‌ను అందించుటకు ఈ ప్లాంటుకు మరమ్మత్తులు చేసి ఫిల్టర్ వాటర్‌ను ప్రజలకు అందించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

94/94- ప్రస్తుతము పటమటలంకలో గల 125 KL రిజర్వాయరు నిర్మించి చాలాకాలం అయినందున మరియు శిథిలావస్థకు చేరిన సందర్భంగా దాని స్థానంలో పటమటలంక ప్రాంత ప్రజల అవసరములకు సరిపడు పరిమాణంతో నూతన రిజర్వాయరును నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

95/95- 13వ డివిజను జ్యోతి కన్వెన్షన్ ప్రక్కన ఉన్నటువంటి నిరుపయోగంలో వున్న టెలిఫోను షెడ్డును తొలగించమని 2 సం.ల క్రితం కౌన్సిల్ తీర్మానం చేయుటం జరిగినది. కానీ యిప్పటివరకు టెలిఫోను షెడ్డును తొలగించు చర్యలు ఎటువంటివీ తీసుకోలేదు.

కావున, వెంటనే ఆ టర్నింగ్‌లో వున్న టెలిఫోను షెడ్డును తొలగించి ప్రజల సౌకర్యార్థంరోడ్డు వెడల్పు చేయు సత్వర చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

96/96- వేసవి కాలము కావడం వలన 24వ డివిజన్‌లో ఉన్నటువంటి చేతి పంపులు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

97/97- 24వ డివిజన్ నందు ఫీడర్ రోడ్డులో హైవే రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం పైపు లైన్లువేసే నిమిత్తం రోడ్డు త్రవ్వకాలు జరిగినవి. కాబట్టి ఫీడర్ రోడ్డును వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

98/98- 34వ డివిజన్‌లో వున్న శ్రీ తేలప్రోలు రాజా హైస్కూలు 1966వ సంవత్సరములో పేద ప్రజలకు చదువుకునే వసతి కల్పించాలని విద్యను దైవంగా భావించి మంచి ఉద్దేశ్యముతో ఆ రోజున శ్రీ తేలప్రోలు రాజా గారు నగరపాలక సంస్థకు సంబంధించినటువంటి స్థలాన్ని 50 సంవత్సరములు లీజుగా తీసుకొని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియంను ఎయిడెడ్ పాఠశాలగా నడుపుతూ 1979లో ఇంగ్లీషు మీడియం స్కూలును ప్రైవేటుగా నడుపుచున్నారు. ప్రస్తుతం వున్న పాలకవర్గం అజమాయిషీలో ఎయిడెడ్‌గా వున్న తెలుగు మీడియంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుతుండగా ఇంగ్లీషు మీడియం నందు LKG నుండి 10వ తరగతి వరకు షుమారుగా 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుతుండగా వీరి వద్ద నుండి (ఒక్కొక్కరికి) సంవత్సరమునకు షుమారుగా రూ.12,000/-ల నుండి రూ.15,000/-ల వరకు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. కార్పోరేట్ స్కూల్స్ మాదిరిగా నడుపుతూ శ్రీ తేలప్రోలు రాజా గారి ఆశయాలకు తిలోదకాలిచ్చి, విద్యను వ్యాపారముగా చేస్తున్నారు. స్కూల్‌లో సరియైన Qualified Teachers కూడా లేకుండా ప్రస్తుత పాలక వర్గం విద్యా సంస్థను నడుపుతున్నారు.

కనుక తక్షణమే శ్రీ తేలప్రోలు రాజా హైస్కూలు లీజు గడువు ముగిసిన వెంటనే నగరపాలక సంస్థలో విలీనంచేసి విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా పై పేరుతోనే స్కూలును నడుపవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీమతి పి.ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

99/99- 18వ డివిజన్ నందు బొడ్డు సుందరం వీధి, బొంగరాల మోషీ వీధి, కొడాలి ఇజ్రాయేలు వీధి, రెల్లి వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని వేయడం జరిగినది. తరువాత రోడ్లు వేయలేదు. ప్రజలు చాలా ఇబ్బందులుపడుచున్నారు. కాబట్టి గోతులు లేకుండా ప్యాచ్ వర్క్‌లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

100/100- 18వ డివిజన్ నందు గల వాటర్ ట్యాంక్ రోడ్డులో గల మరుగు దొడ్లు నిరుపయోగంగా మారినవి. వాటిని తొలగించి ఆ యొక్క ప్రదేశములో అక్కడ ప్రజల ఉపయోగార్థం షుమారు 1500 మందికి సరిపడ కమ్యూనిటీ హాల్ లేదా కళ్యాణ మండపమును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

101/101- అనపర్తి వారి వీధిలో ఎన్నో సంవత్సరములుగా అక్కడ నివసిస్తున్న వారికి మంచినీటి మెయిన్ పైపు లైను లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున, అక్కడ మెయిన్ వాటర్ పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

102/102- 25వ డివిజన్ మల్లిఖార్జునపేటలోని డోరు నెం.10-8-1 నుండి 10-8-1A వరకు గల సందుకు ప్రజల కోరిక నిమిత్తం "జగిలింకి రామస్వామి" వీధిగా పేరును నామకరణం చేయుటకుగాను ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

103/103- ది విజయవాడ టైర్ రీ-ట్రేడర్స్ & వల్కనైజర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ది.17-9-1982 లో స్థాపించినారు. 50 మంది సభ్యుల నుండి 2000 మంది సభ్యులు ఈ సంస్థలో కొనసాగుతున్నారు. స్థాపించిన దగ్గర నుండి అనేక సంక్షేమ కార్యక్రమములు నిర్వహిస్తూ ఉపాధి సదుపాయాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ మరణించిన సభ్యుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పేద విద్యార్థులకు ఫీజులు, స్కాలర్‌షిప్పులు యిస్తున్నారు. 2003లో టైర్ల అసోసియేషన్ ఆఫీసు ఏర్పాటు చేసి "టైర్ భవన్" గా నామకరణం చేసినారు. కాంప్లెక్సు కూడా నిర్మాణం చేసి అనేక మందికి ఉపాధి కల్పిస్తూ ప్రతి సంవత్సరం షుమారు లక్ష రూపాయలు మునిసిపల్ ట్యాక్సు చెల్లిస్తున్నారు. ఆ కాంప్లెక్సుకి VMC వారు సర్వే చేసి వారికి మట్టి రోడ్డు సదుపాయం కల్పించినారు. అదే విధంగా ఈ రోడ్డు గోతులతో, రాళ్లతో నిండి వున్నది. కావున, ఈ రోడ్డుకి యిప్పటి వరకు పేరు లేదు. "టైర్ భవన్" రోడ్డుగా నామకరణంచేసి కొత్తగా సిమెంటు రోడ్డు వేసినట్లయితే వారు కూడా తమ వంతు కంట్రిబ్యూషన్ చెల్లించగలరు. ఈ రోడ్డు కేవలం 10 అడుగులు మాత్రమే. పొడవు కూడా కేవలం 200 మీటర్లు మాత్రమే. కావున ప్రతిపాదించడమైనది.

(యిందుతో ది విజయవాడ టైర్ రీట్రేడర్స్ & వల్కనైజర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ వారి లేఖ జతపరచడమైనది)

**శ్రీమతి దోమకొండ జ్యోతి, 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

104/104- 1) 7వ డివిజన్ లోని చంద్ర రాజేశ్వరరావు నగర్ జెండా దగ్గర సైడు కాలువలు వెడల్పు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

2) చంద్ర రాజేశ్వర నగర్‌లోని పుట్ట రోడ్డును వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

3) అట్లూరి పరమాత్మమ్మ వీధిలోని పటమట మురహరి గారి యింటి వద్ద నుండి కొండపైకి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

4) పటమట వారి వీధిలో నగరాల వారి యింటి వద్ద రోడ్డును వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

5) 7వ డివిజన్‌లో పాత వాటర్ పైపు లైను మార్చి కొత్త వాటర్ పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

105/105- భవానీపురంలోని చుట్టు ప్రక్కల 3 డివిజన్ల పరిధిలోని అండర్ గ్రౌండు డ్రైనేజీ వాటర్ స్టోరేజి (సిల్వ) ఏరియాలోని సంప్‌కు దక్షిణం వైపున ప్రహరీగోడ లేదు. కావున, చుట్టూ జనావాసాలు మరియు స్కూలు పిల్లలు నడిచే రోడ్డు వున్నందువలన ప్రహరీగోడల నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**ది.04-04-2016 సోమవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

106/106- 1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ది.12-8-2016 నుండి ది.23-8-2016 వరకు కృష్ణా పుష్కరాలు-2016 వేడుకలు జరుపుటకు నిర్ణయించినారు. ఈ పుష్కరాల నిమిత్తం నగరపాలక సంస్థ పరిధిలోని పనులు చేపట్టుటకు ఫేజ్-1 క్రింద రూ.105.00 కోట్లకు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వం వారికి సమర్పించుట జరిగినది.

2) తదుపరి చీఫ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు కృష్ణా పుష్కరముల పనులు చేపట్టుటకుగాను మొదటి విడతగా సత్వరమే ప్రారంభించు పనులకు ప్రతిపాదనలు తయారు చేయమని ఆదేశించియున్నారు. ఈ పనుల నిమిత్తం ఫేజ్-1లో భాగంగా రూ.105.00 కోట్లకు ఈ దిగువ పేర్కొనబడిన ప్రతిపాదనలను తయారు చేయడమైనది.

| S. No | Name of work | Estimate value Rs. In Lakhs. |
|---|---|---|
| 1 | Providing Roads to Crombay Road along ghats, Karakatta Road and foot paths at Crombay road. **(Package – 1)** | 991.85 |
| 2 | Providing Roads from Urmila Subba Rao Nagar culvert to Atkinson road to bye-pass road. **(Package – 2)** | 350.00 |
| 3 | Providing Roads to Brahmin street, Wynchipet Main road, Gollapalem Gattu, KT Road, Ganapathi Rao and Janda chettu road, Ganapathi Rao road foot path. **(Package – 3)** | 888.07 |
| 4 | Providing Roads to Convent Road and RR Apparao street, Market area, BRP road foot path, Drains at BRP road and Nehru road. **(Package – 4)** | 929.52 |
| 5 | Providing Roads to Sambamurthy road, GS Raju road, Jnanolive road, Annnapurna devi road, Sanyasi Raju Road, NRP road and Andhraratna Road **(Package– 5)** | 995.74 |

| | | |
|---|---|---|
| 6 | Providing Roads to CK Reddy Road, Madhuranagar main road, CWC Godown road, Sadasiva rao road and BRTS extension upto Railway station **(Package – 6)** | 789.97 |
| 7 | Providing Roads to Rajiv Nagar Main road, AVS Reddy Road, NSC Bose Nagar Main Road, LBS Nagar Main Road, 80" Road, Rajiv Nagar Bund Road, Daba Kotla Road, Improvement of Bund from Daba Kotla Road Junction to Pipula Road Junction**. (Package – 7).** | 914.86 |
| 8 | Providing Roads to Kalapalavari Street, Mahanadu Road, Srinivasa Nagar Bank colony main road, Bharathi Nagar Main Road, Alluri Seetharamaraju Bridge Road, I.T.I Road, DV Manor Road from M.G.Road to Siddartha arts college road, Valluru Poornachandra Rao Road, Venkateswara Nagar Ryves canal main road, Currency Nagar Main Road from Guthikona Dhanunjaya Rao street, A.S.Rama Rao Road from Siddhardha Academy to Amma Kalyana Mandapam**. (Package – 8).** | 756.95 |
| 9 | Providing Roads to Gayathri Nagar Main Road, K.P.Nagar Roads, Pantakalava road from NTR Circle to P&T Colony road, Pantakalava road from P&T colony to Auto Nagar 100 feet road, High School road from M.G Road to Pantakalava Road, Yanamalakuduru Main Road, Pinnamaneni Poly Clinic Road from N.H-5 to Mother Therissa Junction, Tikkle Road, Murali Fortune Park road from Siddhardha Public School Road, Mother Therissa Junction to Bonda Naga Mohana Rao Road, Brundavan Colony Main Road**. (Package- 9)** | 981.43 |
| 10 | Providing Roads to A.S.Rama Rao Road from Siddhardha Academy to Vemula Syamala Devi Road, Bonda Naga Mohana Rao Road, Prakasam Road and Cross Roads, Chandra Rajeswara rao Road, Gopala reddy road, Lalbahadur Sastri Road, Alibaig street and Banka Venkateswarlu street Seetaramapuram, CRDA Office road, Gopala krishnaiah street, Ramachandrarao road, Gudavallivari street, Ksheera sagaram road, Rajagopalachari road and Alibaig street, Congress office road, Christian Burial ground back side road, Dornakal road cross roads, Ramachandra Rao Road cross roads**. (Package – 10)** | 940.06 |
| 11 | Providing Roads to Ramalingeswara nagar Main Road Skew Bridge to Municipal Corporation limits, Rajath Bhargav Road from Service Road to Rudrabhoomi Gate, Rajath Bhargav road to Old STP and cross Roads, Balaji nagar main road to Reading Room, 10 MGD plant Main Road and cross Roads, Police Colony main road Geethanagar katta to Satyanarayana nagar 3$^{rd}$ road, Whole Sale Vegitable Market Road (Beside Rajiv Park), Beside Krishnalanka Police Station Road in Ramalingeswara nagar, Ranigarithota, Krishnalanka, Radha Krishna road from Service Road to Katta Road, Donka Road, Varadhi Turning to Radha Krishna Road in Krishnalanka and CC to Venkateswara Temple Road, Paidaiah Street and Beside Nethaji Bridge Down, Sri Muni Appala swamy road, Guru naidu street and cross roads, Radha Krishna Road to varadhi, Radhanagar 1$^{st}$ line Door No: 41/1/18-6 to 41-1/18-12, Masjed street road, Swargapuri Road, Krishnalanka, Prakasam Road, Prakasam road cross roads, Museum road and Dornakal road **(Package – 11)** | 821.56 |
| 12 | Improvement to BRP Road from Canal Road to West Booking. | 164.00 |
| 13 | Improvement to Road between West Booking to Kaleswara Rao Market Bus Terminal. | 156.00 |

| | | |
|---|---|---|
| 14 | Renovation and Construction of Tummalapalli Kshetraiahvari Kalakshetram. | 800.00 |
| | **Total** | **10480.01** |
| | **Or Say Rs.** | **105.00 Cr.** |

3) సదరు పై ప్రతిపాదనలకు కలెక్టరు, కృష్ణా జిల్లా వారు తేది: 15-03-2016న పరిపాలనా ఆమోదము తెలిపి ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చేలోపు సమయం వృధా కాకుండా వెంటనే ప్యాకేజీలుగా తయారుచేసి టెండర్లు పిలువవలసినదిగా ఆదేశించియున్నారు. రోడ్లు మరియు డ్రైన్ పనులను 13 ప్యాకేజీలుగా తయారుచేసి టెండర్లు కలెక్టరు గారి ఆదేశానుసారము షార్టు టెండర్లు పిలుచుట జరిగినది. ఈ విషయము సమాచారము నిమిత్తం కౌన్సిలు వారి ముందుంచడమైనది.
(Rc.CE-110542/2016)

107/107- రాష్ట్ర ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘ నిధులు 2015-2016వ సంవత్సరమునకుగాను విజయవాడ నగరపాలక సంస్థకు Circular No.6018/14th FC/C&DMA/2015-B3, Dt.22-03-2016 ద్వారా 2015-2016 సంవత్సరమునకు రూ.2260.92 లక్షలు కేటాయించుట జరిగినది. ఇంతకు పూర్వం G.O.Rt.No.496, Dt.14-07-2015 ద్వారా కేటాయింపబడిన మొదటి వాయిదా మొత్తం రూ.1189.00 లక్షలకు కౌన్సిల్ తీర్మానము నెం.330, తేది: 03-11-2015 ద్వారా కౌన్సిల్ వారి ఆమోదముతో లెటర్ నెం.Rc.CDB-141490/2015, Dt.08-01-2016 ద్వారా కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి ఈ క్రింది తెలిపిన పనులకు ADP ఆమోదము కొరకు పంపడమైనది.

| Sl. No. | Name of the Works | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of GLSR in 32nd Division Hill area. | 125.00 |
| 2 | Construction of GLSR in 25th Division. | 150.00 |
| 3 | Providing Gravity main from Gangireddula Dibba filtration plant to various reservoirs in Vijayawada East Constituency | 734.00 |
| 4 | Providing DI/DF valves on outlet pipes and Air valves on distribution pipelines. | 60.00 |
| 5 | Replacement of old RCC pipeline with HDPE pipeline in Andhra Ratna road in 42nd division. | 45.00 |
| 6 | Providing distribution pipeline in Singh Nagar and Payakapuram areas. | 75.00 |
| | **Total** | **1189.00** |

పైన తెలిపిన పనులకు ADP ఆమోదము రావలసియున్నది.

తదుపరి Circular No.6018/14th FC/C&DMA/2015-B3, Dt.22-03-2016 ద్వారా 2015-2016 సంవత్సరమునకు రూ.2260.92 లక్షలు కేటాయించుట జరిగినది. కావున ఇంతకు ముందు ఆమోదించిన ప్రతిపాదనలను కలుపుకొని మిగిలిన మొత్తముతో ఈ క్రింది ప్రతిపాదనలను రూ.2212.10 లక్షలకు సంబంధించి ఈ క్రింది తెలిపిన పనులను ప్రతిపాదించటమైనది. మిగిలిన మొత్తం గవర్నమెంట్ వారి నిబంధనల ప్రకారం రూ.48.82 లక్షలు IEC Activities (1%),

Capacity Building (1%), SLB, DEABAS కొరకు కేటాయించబడినవి.

| Sl. No. | Name of the Works | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of GLSR in 32nd Division Hill area. | 125.00 |
| 2 | Construction of GLSR in 25th Division. | 150.00 |
| 3 | Providing Gravity main from Gangireddula Dibba filtration plant to various reservoirs in Vijayawada East Constituency | 734.00 |
| 4 | Providing DI/DF valves on outlet pipes and Air valves on distribution pipelines. | 60.00 |
| 5 | Replacement of old RCC pipeline with HDPE pipeline in Andhra Ratna road in 42nd division. | 45.00 |
| 6 | Providing distribution pipeline in Singh Nagar and Payakapuram areas. | 75.00 |
| 7 | Supply delivery and erection of VT Pump sets in the existing 16MGD. Raw water intake well at HWW for Raw water pumping to 46 MLD WTP Gangireddula Dibba, Gunadala. | 187.50 |
| 8 | Providing 1000mm dia D.I pumping main from flyover pillar No.37 to 16MGD Raw Water intake well in Head Water Works | 145.60 |
| 9 | Construction of 1500KL capacity ELSR 15m staging in Nagarjuna Nagar 2nd division. | 400.00 |
| 10 | Construction of 1000KL ELSR at Gadde Venkatramaiah Nagar in 53rd Division. | 290.00 |
| | **Total** | **2212.10** |

కావున, 2015-16 సంవత్సరమునకు 14వ ఆర్థిక సంఘము ద్వారా కేటాయించబడిన నిధులతో పైన తెలిపిన పనులకు రూ.2212.10 లక్షలకు ADP ఆమోదము కొరకు వుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.CDB-141490/2015).

108/108- గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు పించిపేట నందు గల షాదిఖానాకు శంఖుస్థాపన చేయుటకు ఏప్రిల్ మొదటి వారములో వచ్చుచున్నారు. మరియు వన్‌టౌన్‌లోని ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా, విజయవాడ కెనాల్ రోడ్డు నుండి వెస్ట్ బుకింగ్ వరకు రోడ్డు పాడైపోయినది. కావున రోడ్డును అభివృద్ధిపరచుటకు రూ.164.00 లక్షలకు కృష్ణా పుష్కరములు-2016 గ్రాంట్ నుండి రోడ్డును అభివృద్ధిపరచుట కొరకు 2015-16 SSR రేట్ల ప్రకారం రూ.164.00 లక్షల వ్యయముతో అంచనాలు తయారు చేయడమైనది. సదరు అంచనాలు రూ.164.00 లక్షలకు పరిపాలనా మంజూరు కొరకు గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతికి లోబడి టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫికేషన్ కొరకు కౌన్సిలు వారిని కోరడమైనది.

(Rc.E6-117026 / 2016)

109/109- గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు పించిపేట నందు గల షాదిఖానాకు శంఖుస్థాపన చేయుటకు ఏప్రిల్ మొదటి వారములో వచ్చుచున్నారు. మరియు వన్‌టౌన్‌లోని ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా, విజయవాడ బి.ఆర్.పి. రోడ్డు వెస్ట్ బుకింగ్ నుండి కాళేశ్వరరావు మార్కెట్టు బస్ టెర్మినల్ వరకు రోడ్డు పాడైపోయినది. కావున, రోడ్డును అభివృద్ధిపరచుటకు రూ.156.00 లక్షలకు కృష్ణా పుష్కరములు-2016 గ్రాంటు నుండి రోడ్డును అభివృద్ధిపరచుట కొరకు 2015-16 SSR రేట్ల ప్రకారం రూ.156.00 లక్షల వ్యయముతో అంచనాలు తయారు చేయడమైనది. సదరు అంచనాలు రూ.156.00 లక్షలకు పరిపాలనా మంజూరు కొరకు గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతికి లోబడి టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆఫీసు వారు తీసుకొన్న చర్యలను ర్యాటిఫికేషన్ కొరకు కౌన్సిలు వారిని కోరడమైనది.

(Rc.E6-117027/2016)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

110/110- కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ నిర్మాణముతోపాటుగా కనకదుర్గమ్మ వారిధి వరకు జాతీయ రహదారిని విస్తరించుచున్నందున, కృష్ణా జిల్లా కలెక్టరు వారితో జరిగిన సంయుక్త బ్రిడ్జి నిర్మాణ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగముగా రాజీవ్‌గాంధి పార్కుకు ప్రక్కన గల 132/33 k.v. సబ్-స్టేషను తరలింపు మరియు అధనముగా 50 MVA కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయు నిమిత్తము రాజీవ్‌గాంధి పార్కు నందు 4573.47 చ.మీ. స్థలమును కేటాయించవలసినదిగా సూపరింటెండింగ్ యింజనీరు ఓ.యం.సి. సర్కిల్, గుణదల, విజయవాడ వారు వారి లేఖ నెం.SE/OMC/VJA/DE/ADE/AE-3/F-76J/D NO.629/16 ద్వారా కోరియున్నారు.

అందుపై జిల్లా కలెక్టర్, కృష్ణా వారు ఎ.పి. ట్రాన్స్‌కో వారికి అవసరమయిన స్థలము రాజీవ్ గాంధి పార్కులో అత్యవసరముగా వెంటనే కేటాయించుటకు విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారిని మౌఖికముగా ఆదేశించియున్నారు.

**రాజీవ్ గాంధీ పార్కు మరియు ఎ.పి.ట్రాన్స్‌కో వారికి కేటాయించవలసిన స్థల వివరములు**

| | |
|---|---|
| రాజీవ్ గాంధీ పార్కు మొత్తము స్థల విస్తీర్ణము | 38461.95 Sq.mts |
| ఫ్లైఓవర్ నిర్మాణమునకు రాజీవ్‌గాంధీ పార్కులో కావలసిన స్థలము | 935.65 Sq.mts |
| కంట్రోల్ రూము మరియు సబ్-స్టేషన్ ఏర్పాటు చేయుటకు ఎ.పి.ట్రాన్స్‌కో వారికి కావలసిన స్థల విస్తీర్ణము | 4573.47 Sq.mts |
| మొత్తము కావలసిన స్థల విస్తీర్ణము | 5509.12 Sq.mts |

కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ మరియు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఎ.పి. ట్రాన్స్‌కో వారికి ఇవ్వవలసిన స్థలమునకు రాజీవ్ గాంధీ పార్కులోని ప్రస్తుతము ఉన్న 132/33 k.v. సబ్-స్టేషనుకు ప్రక్కన 4573.47 చ.మీ స్థలము ఎ.పి.ట్రాన్స్‌కో వారికి సదరు స్థలము ఖరీదు చెల్లించు పద్దతిపై మరియు ప్రభుత్వము వారి ఆమోదమునకు లోబడి కేటాయించుటపై కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదడమైనది.

(ఆర్‌సి.జి1-118242/2016)

**Council Suppl. Agenda (U/s.88K)– April, 2016**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు గారైన శ్రీ కోనేరు శ్రీధర్ మరియు స్థాయీ సంఘ సభ్యులైన: శ్రీ సి.హెచ్.గాంధీ, 13వ వార్డు మెంబర్; శ్రీ కె.మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబర్; శ్రీమతి పి. జగదాంబ, 55వ వార్డు మెంబర్; శ్రీమతి ఎన్. నాగమణి, 31వ వార్డు మెంబర్ మరియు శ్రీమతి కె.అనురాధ, 32వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన**

111/111- బెంజిసర్కిల్ వద్ద నిర్మించుచున్న ఫ్లై ఓవర్‌ను ఏలూరు రోడ్డు రామవరప్పాడు రింగు వైపు వెళ్ళే మార్గములో మేరిస్టెల్లా కాలేజి వద్ద దిగునట్లుగా గతములో ప్లాను ఆమోదించినారు. కాని ఎగ్జిక్యూటివ్ క్లబ్ జంక్షన్, ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని సదరు ఫ్లైఓవర్ డిజైను మార్పుచేసి ఎగ్జిక్యూటివ్ క్లబ్ జంక్షన్‌పై వరకు పొడిగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

112/112- 47వ డివిజన్ కార్పొరేటర్‌గారైన శ్రీ గండూరి మహేష్ గారు తాడంకి వారి వీధి నందు గల విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్థలము నిరుపయోగముగా ఉన్నదని రాత్రుళ్లు తాగుబోతులు అక్కడ కూర్చుని త్రాగడం, చైన్ స్నాచింగ్ చేయువారు ఉంటున్నందున సదరు ఖాళీ స్థలము 500 చ.గ.లను బ్రహ్మకుమారి సమాజం వారికి కేటాయించవలసినదిగా ప్రతిపాదించి యున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.456, తేది 29-1-2016 లో పూర్తి సమాచారముతో తదుపరి సమావేశములో ఉంచవలసినదిగా కోరియున్నారు.

తేది:02-04-2016 గల శ్రీ బొండా ఉమమహేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం శాసన సభ్యులు, సెంటర్ ఇన్‌చార్జి వరల్డ్ రెన్యువల్ స్పిరిట్యూయల్ ట్రస్ట్, బ్రహ్మకుమారి సంస్థ అనుబంధ సంస్థ వారు సత్యనారాయణపురం, తాడంకివారి వీధిలో ఉన్న 500 చ.గ.స్థలము 25 సంవత్సరముల కాల పరిమితికి రెన్యువల్ చేయు విధంగా స్పిరిట్యూయల్ మ్యూజియం నిర్మాణము నిమిత్తము కేటాయించవలసినదిగా కోరుతూ సమర్పించిన లేఖ జతపర్చుచూ, సదరు సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ధ్యానం, నైతిక విలువలు, వత్తిడిలేని విధంగా శిక్షణ మొదలైన వాటిని ఉచితంగా నిర్వహిస్తున్నట్లు వారు విజయవాడ నగరములో 5 కేంద్రాలు 1990 సంవత్సరము నుండి నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ వారికి విజయవాడ సత్యనారాయణపురం తాడంకివారి వీధిలోని 500 చ.గ. స్థలము 25 సంవత్సరాలకు రెన్యువల్ చేయు విధంగా లీజుకు స్పిరిట్యూయల్ ఆధ్యాత్మిక మ్యూజియం వరల్డ్ రెన్యువల్ స్పిరిట్యూయల్ ట్రస్ట్‌కి నిర్మించుటకుగాను కేటాయించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై టౌన్ సర్వేయరు గారి రిమార్కులు ప్రకారము సదరు స్థలము రెవెన్యూ వార్డు నెం.8, బ్లాకు నెం.45, ఎన్.టి.యస్ నెం.2829 అయి మున్సిపల్ పోరంబోకు స్కూలుకు చెందిన స్థలముగా సర్వే రికార్డులలో ఉన్నదని సదరు స్థలము విస్తీర్ణము 498.55 చ.గ.లుగా అయి ఉన్నది, H.M.C. చట్టములోని సెక్షన్ 148/2 ప్రకారము స్థాయీ సంఘము / కౌన్సిల్ ఆమోదములో 3 సంవత్సరముల వరకు మాత్రమే మున్సిపల్ స్థలము లీజుకు యిచ్చు అధికారము కలదు.

కావున సత్యనారాయణపురం తాడంకివారి వీధిలోని రెవెన్యూ వార్డు నెం.8, బ్లాకు నెం.45, ఎన్.టి.యస్ నెం.2829 లోని 498.55 చ.గ స్థలము శ్రీ బ్రహ్మకుమారి సమాజం అనుబంధ సంస్థ అయిన వరల్డ్ రెన్యువల్ స్పిరిట్యూయల్ ట్రస్ట్ వారికి ఆధ్యాత్మిక మ్యూజియం నిర్మించుటకుగాను లీజుకు 3 సంవత్సరములకు మాత్రమే చట్ట ప్రకారము అధికారము ఉన్నందున ప్రభుత్వం అనుమతికి లోబడి 25 సంవత్సరములకు రెన్యువల్ చేయు విధముగా లీజు, యితర నియమ నిబంధనలకు లోబడి కేటాయించుటకు కౌన్సిలు వారి నిర్ణయము కొరకు ఉంచిన ఆఫీసు నోటు చదవడమైనది.

(Rc.G1-113458/16)

113/113- జిల్లా మైనారిటీస్ సంక్షేమ సంఘము కృష్ణా, విజయవాడ వారు నెం.B675/15 ది: 2-4-2016 గల లేఖలో ప్రభుత్వము వారు విజయవాడ, కృష్ణలంక, వించిపేటలలో కొత్తగా జూనియర్ కాలేజీల భవన నిర్మాణము కొరకు ఒక్కొక్క దానికి రూ.2.30 లక్షలు మంజూరు చేసినట్లు అసిస్టెంటు ఇంజనీరు APEWIDC విజయవాడ వారు ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ వారు సదరు భవన నిర్మాణము వర్కు తమకు అప్పగించినట్లు ఒక సంవత్సర కాలములో సదరు వర్కు పూర్తి చేయవలసివున్నట్లు ప్రిన్సిపల్, ప్రభుత్వ జూనియర్ కాలేజి, వించిపేట వారిని స్థలము అప్పగించవలసినదిగా కోరియున్నట్లు అయితే వారు స్థలము చూపలేకపోయినట్లు తెలిపియున్నారు.

జిల్లా ఓకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ విజయవాడ వారు కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారిని 2 ఎకరముల స్థలము కేటాయించవలసినదిగా కోరగా కమీషనర్ APSRMS హైస్కూలు గ్రౌండ్‌లో ప్రభుత్వ జూనియర్ కాలేజీకి కృష్ణలంకలో కేటాయించినట్లు సదరు నిర్మాణము పూర్తి అయినట్లు అయితే జూనియర్ కాలేజి నిర్మాణము కొరకు మహ్మద్ ఆలీపురం మున్సిపల్ హైస్కూలు, వించిపేటలో 2వ మరియు 3వ అంతస్తుల నిర్మాణము కొరకు అనుమతించి యుండలేదని తెలిపివున్నారు.

దీన్నిపై జిల్లా కలెక్టరు గారు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారిని ప్రభుత్వము జూనియర్ కాలేజి (ఉర్దూ) వించిపేటలో నిర్మాణము కొరకు సరియైన స్థలము గుర్తించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై జిల్లా మైనారిటీస్ సంక్షేమ ఆఫీసర్, హనుమాన్‌పేట, విజయవాడలోని జంధ్యాల దక్షిణామూర్తి మున్సిపల్ స్కూలు స్థలము నగర కేంద్ర స్థానములో వున్నందున మైనారిటీస్ విద్యార్థులకు అనుకూలముగా వుండునని గుర్తించి సదరు స్కూలు స్థలము ప్రభుత్వము జూనియర్ కాలేజి (ఉర్దూ) కి కేటాయించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై హనుమాన్‌పేటలోని మున్సిపల్ స్కూలు ఆవరణలో జూనియర్ కాలేజి (ఉర్దూ) నిర్మాణము నిమిత్తము సదరు స్థలము ఖరీదు జిల్లా కలెక్టరు గారు నిర్ణయించిన రేటు చెల్లించు పద్ధతిపై ప్రభుత్వము వారి అనుమతికి లోబడి జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ గారికి కేటాయించుటపై కౌన్సిల్ వారి నిర్ణయము కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-177155 / 2016)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.04-04-2016 సోమవారము ఉదయము గం.10.30ని.లకు జరిగిన**
**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
7. శ్రీమతి షేక్ సహేరా బాను
8. శ్రీ జాస్తి సాంబశివరావు
9. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
10. శ్రీమతి కొత్త రమాదేవి
11. శ్రీ చెన్నుపాటి గాంధి
12. శ్రీ కావటి దామోదర రావు
13. శ్రీ మద్దా శివ శంకర్
14. శ్రీమతి చోడిశెట్టి సుజాత
15. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
16. శ్రీమతి వీరమాచినేని లలిత
17. శ్రీమతి కోసూరు శైలజ
18. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
19. శ్రీ పల్లెం రవికుమార్
20. శ్రీ గోరిపర్తి వెంకట నరసింహారావు
21. శ్రీ చందన సురేష్
22. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
23. శ్రీ గుండారపు హరిబాబు
24. శ్రీ షేక్ హబీబుల్లా
25. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
26. శ్రీమతి గుర్రం కనకదుర్గ
27. శ్రీమతి నాగోతి నాగమణి
28. శ్రీమతి కొరికాని అనురాధ
29. శ్రీ వెణుతురిమిల్లి హరనాధ స్వామి
30. శ్రీమతి సుకాశి సరిత
31. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
32. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
33. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
34. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
35. శ్రీమతి పైడిమాల సుభాషిణి
36. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
37. శ్రీమతి కొండపల్లి అనసూయ
38. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
39. శ్రీ ఆత్కూరి రవికుమార్
40. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
41. శ్రీ గండూరి మహేష్
42. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
43. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
44. శ్రీ బుల్లా విజయకుమార్
45. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
46. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
47. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
48. శ్రీమతి పిరియా జగదాంబ
49. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
50. శ్రీ నందెపు జగదీష్
51. శ్రీమతి పైడి తులసి
52. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీ మహమ్మద్ ఫాతుల్లా
2. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
3. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
4. శ్రీ కోలపల్లి గణేష్
5. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

ఎక్స్-అఫిషియో సభ్యులు :

1. శ్రీ గద్దె రామమోహన్, ఎమ్.ఎల్.ఏ.,
2. శ్రీ బొడ్డు నాగేశ్వరరావు, ఎమ్.ఎల్.సి.,
3. శ్రీ బుద్దా వెంకటేశ్వర రావు, ఎమ్.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

| | |
|---|---|
| 1/1 | ధృవీకరించడమైనది. |
| 2/2 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/3 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 4/4 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 5/5 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 6/6 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 7/7 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నగరపాలక సంస్థ చెల్లించవలసిన వాటా కూడా రాష్ట్ర ప్రభుత్వం వారిని చెల్లించవలసినదిగా కోరతూ తీర్మానించడమైనది.<br>పై తీర్మానముపై వై.ఎస్.ఆర్.సి.పి., సభ్యులు మరియు సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ తమ నిరసనను తెల్పుతూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 8/8 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 9/9 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది.<br>పై తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు తమ నిరసనను తెల్పుతూ వాకౌట్ చేసినారు. |
| 10/10 | ఆఫీసు వారి సూచన ఆమోదిస్తూ 3వ అంశములోని నిబంధనలను సాంస్కృతిక శాఖ వారితో చర్చించి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 11/11 | గతములో అనగా ది.05-08-2015వ తేదీన 11/117 తీర్మానము ద్వారా ఆమోదించినందున, సమాచారము కొరకు మాత్రమే ఆఫీసు వారి ప్రతిపాదన పెట్టినందున దీని పై తీర్మానము అవసరము లేదు. |
| 12/12 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 13/13 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 14/14 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 15/15 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 16/16 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 17/17 | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 18/18 | ఈ అంశములోని 13 జి.ఓ.లు రికార్డు చేయుచూ ఆమోదించడమైనది. |
| 19/19 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 20/20 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 21/21 | ప్రతిపాదనను ఆమోదించడమైనది.<br>ఈ తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు తమ నిరసనను తెల్పుతూ వాకౌట్ చేసినారు. |
| 22/22 | ఈ ప్రతిపాదనపై నెలలో నాలుగు రోజులు మాత్రమే అద్దెకు ఇచ్చే విధముగా, పోలీసు వారి నిబంధనల మేరకు ప్రజలకు ఎటువంటి సౌండు పొల్యూషన్ లేకుండా అద్దెకు ఇచ్చుటకు మరియు ఉదయం పూట వాకింగ్ చేసుకొనుటకు, మిగిలిన సమయంలో స్పోర్ట్స్ నిర్వహణ కొరకు మాత్రమే ఉపయోగించుకొనే విధముగా తీర్మానించడమైనది. |
| 23/23 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 24/24 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 25/25 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 26/26 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 27/27 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కమీషనరు గారిని కోరుచూ తీర్మానించడమైనది. |
| 28/28 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 29/29 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 30/30 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 31/31 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 32/32 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 33/33 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 34/34 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 35/35 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 36/36 | సర్వ శిక్ష అభియాన్ నిధులతో పనులు పూర్తి చేయుటకు ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 37/37 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 38/38 | డోనరు సహాయముతో "సుజల" పథకాన్ని ఏర్పాటు చేసుకొనుటకు అనుమతిస్తూ ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 39/39 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 40/40 | ప్రతిపాదనను ఆమోదించడమైనది.<br>ఈ తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు తమ నిరసనను తెల్పుతూ వాకౌట్ చేసినారు. |
| 41/41 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 42/42 | ప్రతిపాదనను ఆమోదిస్తూ నగరపాలక సంస్థ అధికారులు రూపొందించే నిబంధనల ప్రకారము బస్సు షెల్టరు నిర్మించుకొనుటకు తీర్మానించడమైనది. |
| 43/43 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 44/44 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 45/45 | స్ట్రామ్ వాటర్ నిధులతో పనులు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 46/46 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 47/47 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 48/48 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 49/49 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 50/50 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 51/51 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 52/52 | తక్షణమే జడ్జి గారిని నగర వ్యాప్తముగా తిప్పి అక్రమ భవన నిర్మాణములు మరియు యితరత్రా అనధికార చర్యలపై తక్షణమే ఫైన్లు విధింప చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 53/53 | ఓల్డ్ బిల్టప్ ఉన్న ఏరియాలో 14% మినహాయిస్తూ ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 54/54 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 55/55 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 56/56 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 57/57 | పాత ఇంటిని తొలగించి అదే స్థలములో నూతన భవనము పున:నిర్మాణము చేసుకొను వరకు ఇంటికి ఉన్న పాత పన్ను చలామణిలో ఉన్నంత వరకు కొనసాగించాలని, ఖాళీ స్థల పన్ను వేయకూడదని తీర్మానించడమైనది. |
| 58/58 | అక్రమ భవన నిర్మాణమునకు సంబంధించి, మార్కెట్టు విలువలో 10 శాతము వసూలు చేయుట సరికాదని, గతములో మాదిరిగానే ఫీజులు కట్టించుకొనే విధముగా తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 59/59<br>61/61<br>63/63 | సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ, స్ట్రామ్ వాటర్ నిధులతో ఈ పనులను చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 60/60 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 62/62 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 64/64 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 65/65 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 66/66 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 67/67 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 68/68 | నగరపాలక సంస్థ స్కూళ్ళను దత్తత తీసుకునే దాతలు ఎవ్వరైనా నగరపాలక సంస్థ తెలిపే 8 నిబంధనలను ఖచ్చితముగా పాటించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 69/69 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 70/70 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 71/71 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 72/72 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 73/73 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 74/74 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 75/75 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 76/76 | 15వ డివిజనులోని శానిటేషన్‌పై తగు చర్యలు తీసుకోవలసిదిగా హెల్త్ సెక్షన్ అధికారులను కోరడమైనది. |
| 77/77 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 78/78 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున దీన్పై చర్చించవలసిన అవసరము లేదని తెలియచేయడమైనది.<br>ఈ తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు తమ నిరసనను తెల్పుతూ వాకౌట్ చేసినారు. |
| 79/79 | నగరపాలక సంస్థలోని టాయిలెట్లు మరియు యూరినల్స్ సెంటర్లను స్వచ్ఛ భారత్ పథకము క్రింద అభివృద్ధిపరచుటకు తీర్మానించడమైనది. |
| 80/80 | సదరు ప్రతిపాదనలో నగరపాలక సంస్థ కాలువగట్ల పైన నివాసం ఉంటున్న పేదవారికి JnNURM పథకం క్రింద ఇళ్ళు కేటాయించడం జరుగుతున్నదని తెలియచేయడమైనది. |
| 81/81 | సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ, స్ట్రామ్ వాటర్ నిధులతో ఈ పనులను చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 82/82 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 83/83 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 84/84 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 85/85 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 86/86 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 87/87 &<br>92/92 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 88/88 | పోలీస్ కంట్రోల్ రూమ్ ఎదురుగా గల గ్రీనరీలోని అవతార్ ప్రతిమలను తొలగించి వాటి స్థానంలో మన భారతీయ సంస్కృతికి నిదర్శనంగా ఉండే ప్రతిమలను ఏర్పాటు చేయవలసినదిగా అధికారులకు సూచిస్తూ తీర్మానించడమైనది. |
| 89/89 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 90/90 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 91/91 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 93/93 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 94/94 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 95/95 | అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 96/96 | అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 97/97 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 98/98 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 99/99 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 100/100 | రోడ్డు వెడల్పు చేయడం జరుగుతున్నందున సదరు ప్రతిపాదనను తిరస్కరించడమైనది. |
| 101/101 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 102/102 | ట్రాఫిక్ & స్పోర్ట్స్ కమిటీ వారికి సిఫార్సు చేయడమైనది. |
| 103/103 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 104/104 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 105/105 | ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 106/106 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 107/107 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 108/108 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 109/109 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 110/110 | ఆఫీసు వారి ప్రతిపాదనలో తెలిపిన విధముగా ఎ.పి.ట్రాన్స్‌కో వారు స్థలము ఖరీదు చెల్లించు పద్ధతి పై మరియు ప్రభుత్వము వారి ఆమోదమునకు లోబడి కేటాయించుటకు తీర్మానించడమైనది. |
| 111/111 | బెంజిసర్కిల్ వద్ద నిర్మించబోయే ఫ్లైఓవరు ప్లానును మార్పు చేసి ఎగ్జిక్యూటివ్ క్లబ్ జంక్షను వరకు పొడిగించుటకు చర్యలు చేపట్టవలసినదిగా జాతీయ రహదారుల వారిని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. |
| 112/112 | సెంటర్ ఇన్‌చార్జి వరల్డ్ రెన్యువల్ స్పిరిట్యూయల్ ట్రస్ట్, బ్రహ్మకుమారి సంస్థ అనుబంధ సంస్థ వారు సత్యనారాయపురం, తాడంకివారి వీధిలో నగరపాలక సంస్థకు చెంది నిరుపయోగముగా ఉన్న 500 చ.గ.ల స్థలమును 25 సంవత్సరముల కాలమునకు లీజు కోరియున్నారు. వారి యొక్క విన్నపమును పరిశీలించి, 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకు ఆమోదము తెలుపుతూ, లీజు విధి విధానములను రూపొందించవలసినదిగా కమీషనరు గారిని కోరడమైనది. మిగిలిన 22 సంవత్సరముల కాలమునకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి లోబడి లీజుకిచ్చుటకు తీర్మానించడమైనది.<br>ఈ తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు తమ నిరసనను తెల్పుతూ వాకౌట్ చేసినారు. |

| | |
|---|---|
| 113/113 | హనుమాన్‌పేటలోని మునిసిపల్ స్కూలు ఆవరణలో జూనియర్ కాలేజి (ఉర్దూ) నిర్మాణము నిమిత్తము సదరు స్థలము ఖరీదు జిల్లా కలెక్టరు నిర్ణయించిన రేటు పద్ధతి పై ప్రభుత్వము వారి అనుమతికి లోబడి జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ వారికి కేటాయించవలసినదిగా నిర్ణయించుచూ ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో రాత్రి గం.7.15 ని.లకు సమావేశము ముగిసినది.**

వి.సుధాకర్,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.